


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 131, పేజీలు - 08

బుధవారం, సెప్టెంబర్ 11, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఉపఎన్నికలు వస్తే వరికి లాభం.? ఎవరికి నష్టం.?

### - ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు ఉందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పది స్థానాలకు ఉపఎన్నికలు వస్తాయని అందరూ సిద్ధం కావాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ భవన్ వేదికగా పిలుపునిచ్చారు. దీనికి కారణం పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ కార్యదర్శిని హైకోర్టు ఆదేశించడమే. నిర్ణయం తీసుకోకపోతే మళ్లీ సుమోటోగా కేసు విచారణ ప్రారంభిస్తామని హైకోర్టు హెచ్చరించింది. ఈ తీర్పు తర్వాత బీఆర్ఎస్‌లో ఉత్సాహం కనిపిస్తోంది. ఉపఎన్నికలకు రెడీ అయిపోవాలని అంటున్నారు. కానీ నిజంగా ఆ పార్టీ ఇప్పుడు ఉపఎన్నికలను ఎదుర్కొనే పరిస్థితుల్లో ఉందా అంటే బీఆర్ఎస్ నేతలు కూడా దిక్కులు చూడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

**కకావికలం అవుతున్న బీఆర్ఎస్**

భారత రాష్ట్ర సమితి క్యాడర్ ఇప్పుడు ఏ మాత్రం ఎన్నికల మూడ్ లో లేదు. చాలా మంది నేతలు పొలిటికల్ సర్వైవర్ కోసం ఇతర పార్టీల్లో చేరిపోతున్నారు. ఇప్పటికే సగం మంది క్యాడర్ పక్క చూపులు చూస్తున్నారని వారి లక్ష్యం స్థానిక ఎన్నికలేనని భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ పార్టీ ఇటీవల పిలుపునిచ్చిన కొన్ని ఆందోళలను పార్టీ క్యాడర్ ఎవరూ పట్టించుకోలేదు. చివరికి కవిత అరెస్టు సమయంలో విడుదలైన సందర్భంలో చేయాలనుకున్న కార్యక్రమాలను కూడా అనుకున్న విధంగా చేయలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం, కవిత అరెస్టు, పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక చోట్ల డిపాజిట్లు కోల్పోవడం వంటివి ఆ పార్టీ క్యాడర్ నైతిక స్థైర్యాన్ని గట్టిగనే దెబ్బతీశాయి.

**ఉపఎన్నికలు వస్తే కాంగ్రెస్ , బీజేపీకే లాభం**

పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారు. వారిపై అనర్హతా వేటు పడితే ఉపఎన్నికలు వస్తాయి. మరి ఈ పది సీట్లలో బీఆర్ఎస్ గట్టిగా పోటీ ఇచ్చే నియోజకవర్గాలు ఎన్ని ఉన్నాయంటే చెప్పడం కష్టం.బలమైన నేతల కొరత ఉంది. అధికారంలో లేకపోవడం పెద్ద మైనస్. కాంగ్రెస్ పార్టీకి అధికారం ప్లస్. పైగా బీజేపీ రేజ్ లో ఉంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత తామే ప్రతిపక్ష మని అంటున్నారు. ఇప్పుడు ఎలాంటి ఉపఎన్నికలు వచ్చినా బీజేపీ గట్టిగా పోరాడుతుంది. ప్రదాన పోటీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీ మధ్యనే ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయం బీఆర్ఎస్ వ్యూహకర్తలకు తెలియనిదేం కాదు. అయినా ఉపఎన్నికలకు రెడీ కావాలని క్యాడర్ కు పిలుపునిస్తున్నారు.

**కాంగ్రెస్ అనుకుంటే తప్ప ఉపఎన్నికలు రావు**

అనర్హతా పిటిషన్లపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పీకర్ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. అనర్హతా పిటిషన్లన్నీ స్పీకర్ ముందు పెట్టాలని సూచించింది. నిజానికి స్పీకర్ కార్యదర్శికి ఈ వ్యవహారంలో నామ మాత్రమైన పాత్ర ఉంటుంది. పూర్తి అధికారం స్పీకర్ దే. ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం తన వద్దకు వచ్చిన అనర్హతా పిటిషన్లపై నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్ ఒక్కరికే ఉంది. ఫలానా సమయంలోపు పరిష్కరించాలన్న రూల్ చట్టంలో లేదు. శాసన అధికారాల్లోకి కోర్టులు కూడా చొరబడలేవని న్యాయనిపుణులు చెబుతున్నారు. అందుకే కోర్టు నేరుగా స్పీకర్ కు ఎలాంటి ఆద్దేలు జారీ చేయలేదు. అంటే స్పీకర్ నిర్ణయం మేరకు ఉంటుంది. నాలుగు వారాల తర్వాత కోర్టు విచారణ జరిపినా స్పీకర్ ను ఆదేశించలేదని చెబుతున్నారు. అయితే కోర్టు ఎలాంటి

7లో..

## మళ్లీ మండుతున్న మణిపూర్

### - కర్ఫ్యూ విధింపు, 5రోజులు ఇంటర్నెట్ బంద్



**ఇంఫాల్ (ప్రశ్న న్యూస్)** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు నిలయం అయింది. గతేడాది ఆ రాష్ట్రంలోని మెయితీ, కుకీ తెగల మధ్య తలెత్తిన ఘర్షణ ఇంకా చల్లారడం లేదు. గత కొన్ని నెలలుగా అక్కడ పరిస్థితి సద్దుమణిగినట్లే కనిపించినా కొన్ని రోజులుగా మళ్లీ హింసాత్మక ఘటనలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే గత 10 రోజుల్లోనే 11 మంది మృత్యువాత పడటంతో మళ్లీ పాత రోజులు వచ్చాయి. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు రాజ్‌భవన్ ముట్టడికి యత్నించగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. బీజేపీ సర్కార్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు మంగళవారం చేపట్టిన నిరసన కార్యక్రమాలు ఉద్ధృతం కావడంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అక్కడ కర్ఫ్యూ విధించగా ఇంటర్నెట్ కూడా రద్దు చేశారు. ఖ్వైరంబంద్ మహిళా మార్కెట్ వద్ద సోమవారం నుంచి ధర్నా చేస్తున్న వందలాది మంది విద్యార్థులు మంగళవారం రాజ్ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే ర్యాలీగా రాజ్ భవన్‌కు బయలుదేరగా కాంగ్రెస్ భవన్ వద్ద భద్రతా దళాలు వారిని అడ్డుకున్నాయి. దీంతో విద్యార్థులకు, భద్రతా దళాలకు మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆగ్రహించిన విద్యార్థులు భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు. వారిని కంట్రోల్ చేసేందుకు భద్రతా

7లో..

## వారిపై కఠినచర్యలు తీసుకుంటాం

### - బుడమేరు గండ్లు పూడ్చిన ప్రదేశాలు పరిశీలన

**విజయవాడ (ప్రశ్న న్యూస్)** ప్రకాశం బ్యారేజీలో బోట్లు వదిలిపెట్టిన వారిని వదిలిపెట్టమని కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పదో రోజు పర్యటించారు. ఈ క్రమంలో గండ్లు పడిన తీరు, వరద ప్రవాహం గురించి అధికారులు ఆయనకు వివరించారు. గత ప్రభుత్వం బుడమేరు గట్లను పట్టించుకోలేదని కృష్ణా నదిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని చంద్రబాబు అన్నారు. భారీ వరదకు తోడు డ్రెయిన్లు పొంగి అన్నీ కలిసి ప్రజా జీవితాన్ని అతలాకుతలం చేశాయని చెప్పారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ అధికారులు రేయింబవళ్లు కష్టపడి బుడమేరుకు పడిన మూడు గండ్లు పూడ్చారని డ్రోన్ల ద్వారా గండ్ల పూడ్చివేత పనులను

7లో..



## లక్షలాది మంది జలసమాధి అయ్యేలా జగన్ కుట్ర

### - మంత్రి నారా లోకేశ్ సంచలన ట్వీట్

7లో..



## రాష్ట్రాల వాటా 50 శాతానికి పెంచండి

### - 16వ ఆర్థిక సంఘానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు ముఖ్యమంత్రి. తెలంగాణ కొత్త రాష్ట్రమని, వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని అన్నారు. తెలంగాణ డెవలప్‌మెంట్ కోసం సహకరించాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు రేవంత్‌రెడ్డి. దేశ

7లో..



## కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు

### - సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాన్ని ప్రకటించారు. హైదరాబాద్ కోఠిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని నిర్ణయించినట్లు రేవంత్ తెలిపారు. తెలంగాణలో ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలని రాష్ట్ర ప్రజలకు సీఎం పిలుపునిచ్చారు. సాయుధ రైతాంగ పోరాటం అంటే గుర్తుకొచ్చే పేరు ఐలమ్మ అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దుర్మార్గాలు, అవినీతిపై పోరాటం సాగించిన వీరనారి చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు తెలంగాణ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. ఆనాడు తెలంగాణలో దొరల చేతుల్లో ఉన్న వేలాది ఎకరాల భూములను పేదలకు, పీడిత వర్గాలకు చేరాలని ఐలమ్మ పోరాటం చేయడం అందరికీ

7లో..

## హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్

### - అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో హైకోర్టు ట్విస్ట్

### - హైకోర్టు తీర్పుతో గణేష్ ఉత్సవ నిర్వాహకుల్లో ఉత్సాహం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ గణేష్ ఉత్సవాలంటే ఆ హడావుడి అంతా ఇంతా కాదు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాలు ఒక ఎత్తయితే నిమజ్జన కార్యక్రమం మరో ఎత్తు. అందులోనూ హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనాలు వేరే లెవల్. అయితే గణేష్ నిమజ్జనాలంటే ముందుగా గుర్తొచ్చేది హుస్సేన్ సాగరే. నిమజ్జనం రోజున ట్యాంక్ బండ్ మొత్తం ఇసుకేస్తే రాలనంత జనంతో కిక్కిరిసిపోతుంది.

7లో..

## బీఆర్ఎస్ మంచినీళ్ల పథకాన్ని కూడా కాంగ్రెస్ వదలడం లేదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** "మంచినీళ్లను కూడా వదలని జూటా కాంగ్రెస్" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రాజ్యంలో ప్రతి పేదవాడి బతుకు ఆగమవుతోందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటినీ వరుసగా రద్దు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంచినీళ్ల పథకానికి కూడా తూట్లు పొడిచిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను గాలికి వదిలి బీఆర్ఎస్ పథకాలపై కూడా ప్రతాపం చూపుతోందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి బతుకు ఆగమాగమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గృహజ్యోతి పథకానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన 20 వేల లీటర్ల ఉచిత మంచి నీటి పథకంపై కూడా కుట్రలు చేసిందని ఆరోపించారు. ఇది సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు.

ఒకవైపు రుణమాఫీ కాలేదు డబ్బులు కట్టాలని కొంతమంది రైతులకు నోటీసులు వస్తున్నాయి, మరోవైపు నిరుపేదల ఇళ్లకు హైడ్రా నోటీసులు ఇస్తోంది, ఇప్పుడు నల్లా బిల్లు అంటూ డోర్లకు బిల్లులు అతికిస్తున్నారు అంటూ కేటీఆర్ మండిపడ్డారు. 'మంచినీటి బిల్లులపై బస్తీవాసుల గగ్గోలు' అంటూ పత్రికలో వచ్చిన కథనాన్ని పోస్ట్ చేశారు.

## గోదావరి ఉగ్రరూపం

### - భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక

### - ధవళేశ్వరం వద్ద సైతం ఉధృతి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వర్షాలు కురవడంతో గోదావరి మళ్లీ ఉగ్రరూపం దాల్చుతోంది. ఎగువ ప్రాంతాలనుంచి వెల్లువలా వచ్చిచేరుతోన్న వరద ప్రవాహానికి గోదావరి పోటెత్తుతోంది. దీంతో భద్రాచలం వద్ద ప్రమాదకర స్థాయిలో 49.10 అడుగుల స్థాయికి వరద చేరుకోగా రెండో ప్రమాద

7లో..

## తెలంగాణలో మరో 4 మెడికల్ కాలేజీలకు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మెదక్, యాదాద్రి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ మంగళవారం నాడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తు చేసిన 4 మెడికల్ కాలేజీలకు పర్మిషన్ ఇవ్వాలని నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఆదేశించింది. కాలేజీలకు అనుమతిపై తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంగళవారం (సెప్టెంబర్ 10న) లేఖ పంపించింది. మంజూరైన నాలుగు కాలేజీలలో ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, తెలంగాణలో మరో 200 మెడికల్ సీట్లు

7లో..

## మోదీపై నాకేం ద్వేషం లేదు

### - టెక్సాస్ యూనివర్సిటీ విద్యార్థులు, ఎన్ఆర్ఐలతో రాహుల్ భేటీ

7లో..



# వైజాగ్'లో జేసిఐ ఇండియా విశాఖ వ్యాలీ వారోత్సవాలు

విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్) విశాఖపట్నంలోని మద్దిలపాలెంలో జేసీఐ ఇండియా విశాఖ వ్యాలీ ఆధ్వర్యంలో ఆ సంస్థ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ మేరకు జేసిఐ ఇండియా విశాఖ వ్యాలీ వారోత్సవాలు సెప్టెంబర్ 9 నుంచి సెప్టెంబర్ 15 వరకు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జేఎఫ్ఎఫ్ మాజీ అధ్యక్షుడు కిరణ్ పట్టా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీఐ ఇండియా ఆధ్వర్యంలో వివిధ సామాజిక కార్యక్రమాలు , పర్యావరణ పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు , అలాగే కమ్యూనిటీ డెవలప్ మెంట్ కార్యక్రమాలు , మెడికల్ క్యాంపు , బ్లడ్ డొనేషన్ క్యాంపులు , స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్స్ , స్కూల్లో మెరిట్ పిల్లలకు ప్రతిభ పురస్కారాలు అందించడం లాంటి కార్యక్రమాలు చేపడతామని జేసీఐ విశాఖ వ్యాలీ ఛైర్మన్ ఇంద్రజ చెప్పారు. కార్యక్రమంలో జోన్ ఫ్యాకల్టీ సెల్ ఛైర్మన్



జేఎఫ్ఎఫ్ సింధూర తాడి , ప్రెసిడెంట్ జేసీ విశాఖ వ్యాలీ జేసీ



ఇంద్రజా శంకు , ప్రాజెక్టు ఛైర్మన్ జేసీ సతీష్ , కో ఛైర్మన్ జేసీ కృష్ణ , జేసీ విశాఖ వ్యాలీ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి ఇలాకాలో మాయాజాలం.

## ఈ చౌక బారు అక్రమ వసూల్ల దందాలకు స్వస్తి పలికేది ఎప్పుడు?

మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని మంత్రి శ్రీధర్ బాబు అజాతశత్రువుగా అందరితో ప్రేమగా పలకరించే మంచితనం ప్రజల ఆదరాభిమానాలను చురగొని తెలంగాణ రాష్ట్రానికే వన్నె తెస్తున్న మంత్రి ఇలకాలో ఇలా జరగడం చోద్యనీయంశం . కాంగ్రెస్ పార్టీ నాయకులు పారదర్శక ప్రజాపాలనలో భాగంగా కొంతమంది మంథనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులుగా చలామణి అవుతూ అక్రమ దందాలకు పాల్పడుతూ ప్రజారంజక కాంగ్రెస్ పార్టీని నట్టేట ముంచుకుంటూ మంత్రికి అనుచర వర్గంగా ఉంటూ ప్రజలను నమ్మిచ్చుకుంటూ ప్రజా పాలనను అధోగతి పాలు చేయడానికి మంత్రి పేరు ప్రతిష్టలను మంటగల్పుతున్నారు. ఇటీవల కాలంలో కొంతమంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరి మంత్రికి మంచి పేరు తేవడానికి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ టిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చి వారి పాత బుద్ధి మార్చుకోకుండా. మున్సిపల్ చైర్మన్కు శ్రీధర్ బాబుకు చెడ్డ పేరు తేవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినారని ప్రజలు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు పై విషయాలన్నీ మంత్రి కనుసన్నల్లో జరుగుతున్నాయని ప్రజలు శ్రీధర్ బాబుకు తెలియదా లేదా? తెలిసి జరుగుతున్నాయా? అని గుసగుసలాడుకుంటున్నారు మరి కాంగ్రెస్ పార్టీలో మూడు వర్గాలుగా ఏర్పడి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను భ్రష్టు పట్టిస్తున్నారు ఇకనుండి అయినా మంత్రి, శీను బాబు జోక్యం చేసుకొని కాంగ్రెస్ పరువు బజారున పడకుండా కాపాడాలని కాంగ్రెస్ పార్టీ అభిమానులు మేధావులు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే గ్రూపు తగాదాలకు కొట్లాటలకు పెట్టింది పేరని ప్రజల్లో ఒక అపనమ్మకం ఉంది దానిని తొలగించి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు తూచా తప్పకుండాప్రజర్విల్లాలనీ. ప్రజలు విశ్వసిస్తున్నారు ఇలాంటి అక్రమ వసూల్ల దందాలు అరికట్టకపోతే ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది తస్మత్ జాగ్రత్త. ఇకనుండి అయినా ఈ అక్రమ వసూళ్ల దందాను అరికట్టి ప్రజలకు నమ్మకం కలిగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అంజయ్య నగర్ లో గణనాధుడిని దర్శించుకున్న జగద్గిరిగుట్ట సిఐ, ఎస్.ఐ



కుత్బుల్లాపూర్(ప్రజా ప్రశ్న) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ అంజయ్య నగర్ రోడ్ నెంబర్ 15 లో బిఎస్ఆర్ నాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడిని మంగళవారం జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్, సార్ ఎస్సై శంకర్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ ఏ యూత్ సభ్యులు బిఎస్ఆర్ నాని, అశోక్ ఉపేందర్, రవీందర్, సందీప్, భీమ్ రావు, సాయి, బుజ్జి, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


# జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు

## 193 మందికి జ్వరం గుర్తించి చికిత్స అందించిన వైద్యులు



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంతరావు ఆదేశాల మేరకు జిల్లాలో గల 68 హెల్త్ వెల్నెస్ సెంటర్ లలో,15 మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పరిసరాల పారిశుభ్రత, ఇంటి యందు వర్షపు నీరు నిల్వ లేకుండా తొట్టిలలో డబ్బాలలో కంటైనర్స్ లలో లేకుండా చూచుకోవాలని అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వేలో లార్వా ఉన్న కంటైనర్ను తొలగించడం జరిగినది. ఆశాల ద్వారా జ్వరముల యొక్క ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరంతో, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో గల ఎం ఎల్ హెచ్ పి లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాలు 83 చేయనైనది.2007 మంది ఔట్ పేషంట్లలో 193 మందికి జ్వరం గుర్తించి చికిత్స అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంతరావు తెలిపారు.

# సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్




సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, రికార్డ్ లు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు.స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత సూచించారు. సిరిసిల్ల పట్టణ పరిధిలో గణేశ్ ఉత్సవాలు ప్రజలు శాంతియుతంగా వాతావరణంలో జరిగేలా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని,గణేష్ మండపాలను అధికారులు, సిబ్బంది తరచు సందర్శిచాలని, మండపాల నిర్వహకులకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే చిన్న స్పీకర్లను వినియోగించుకోవలని, మండపాల్లో, శోభాయాత్ర సమయంలో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని వివరించి చెప్పాలని ఆదేశించారు. తనిఖీలలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ తొలి భూ పోరాట వీరమాత చిట్యాల ఐలమ్మ



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ తొలి భూ పోరాటం చేసిన వీరమాత చిట్యాల ఐలమ్మ వర్ధంతి (సెప్టెంబర్ 10) సందర్భంగా ఘన నివాళి రజక సంఘం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు తెలంగాణ సాయుధ పోరాటం లో చిట్యాల ఐలమ్మ కనబరిచిన ధైర్య సాహసాలను వారు స్మరించుకున్నారు. తన భూమి కోసం ఆదిపత్య వర్గాల భూఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాలకు మద్దతుగా ఐలమ్మ నిలిచారని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాలుపంచుకుని మహిళలను ఐక్యం చేసిన స్ఫూర్తి ప్రధాత చాకలి ఐలమ్మ అని కీర్తించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు చాకలి ఐలమ్మ ప్రేరణతో అనేక మంది మహిళలు ఆనాటి భూ పోరాటానికి స్వచ్ఛంధంగా ముందుకు వచ్చారని, ఐలమ్మ బహుజన చైతన్యానికీ, మహిళా శక్తికి ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమం ధర్పల్లి రజక సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, చేలిమెలా నరసయ్య, జెసిబి సీను, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, కుమ్మరి గుండయ్య, రాకేష్, సురేందర్ గౌడ్,పోతరాజు, బొక్కల బాలయ్య, జి ఆర్ గంగారెడ్డి,లింబద్రి, మేతరి గంగాధర్ , రాజేందర్ సింగ్, రజక సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తాడూరికి ఘన సన్మానం



మంథని (ప్రశ్న న్యూస్) మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆప్తమిత్రుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా అవార్డు అందుకున్న తాడూరి సంపత్ కుమార్ ను ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెమోంటో, శాలువాతో ఘనంగా సత్కరించినారు. అవార్డు వచ్చిన సందర్భంగా సోమవారం సాయంత్రం రేవంత్ రెడ్డినీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసినారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం యైటింక్లయిన్ కాలనీకి చెందిన సంపత్ కుమార్ గత పదిహేనేళ్లుగా జల్లారం పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి ఇటీవలే సిరిసిల్లా జిల్లా దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. సంపత్ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ కుటుంబ సభ్యులు, ఆప్తమిత్రులు, సవాయి గణేష్, చాట్లపల్లి సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళాశక్తితో ఆర్థిక ప్రగతి

## - మెడికల్ కళాశాలలో క్యాంటీన్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) ఇందిరా మహిళాశక్తితో పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి పథానికి దోహదపడుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాలలో తంగళ్ళ పల్లికి చెందిన మార్కండేయ మహిళా సమాఖ్యకు రూ. మూడు లక్షల రుణం మంజూరు కాగా,ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మహిళలు కలిసికట్టుగా స్థానిక ఆహార పదార్థాలు నాణ్యతతో అందజేయాలని సూచించారు. పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఆర్థికంగా ప్రగతి సాధించి మిగితా సంఘాలకు ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరిత, డీపీఎంలు సంధ్యారాణి, పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ.

## అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రత్యేకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుస్తుందని అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ,లిచాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలుగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించా లని తెలిపారు. ప్రజలు గురవుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, బి.సి., కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపెల్లి జిల్లాలోని అంతర్గాం, రామగిరి మండలాల్లోని భూసేకరణ సమస్యల క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ భూ సేకరణ పై వచ్చే అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని. కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సింగరేణి, ఎన్టిపిసి భూ సేకరణ అంశంలో ఉన్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో ఎన్టిపిసి సంస్థ యాష్ పౌండ్ నిర్మాణానికి అవసరమైన 606 ఎకరాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ సేకరణ పై రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని, అభ్యంతరాల పై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో సింగరేణి భూసేకరణ సంస్థ సంబంధించి పెండింగ్ ఉన్న ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు. సింగరేణి కోసం ఆర్జి1 లో 49 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని, ఇదే గ్రామంలో ఉన్న 269 ఎకరాల ప్రభుత్వ సింగరేణికు లిజ్ ఇచ్చామని తెలిపారు.

ఈ భూముల్లో పొజిషన్ లో ఉంటూ సాగు చేసుకుంటున్నట్లు కొందరు రైతులు అందించిన దరఖాస్తుల మేరకు ఈ ఏడాది ఎంజాయ్మెంట్ సర్వేను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఎంజాయ్మెంట్ సర్వే క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా నిర్వహించి వాటి ఫలితాలు నోటీసు బోర్డుపై అతికించాలని, దానిపై కూడా ఏదైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మందని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, అంతర్గం తహసిల్దార్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెను పీడిస్తున్న క్యాన్సర్ భూతం

- బాధితుల్లో యువకులు కూడా
- ఇప్పటికే పలువురు మృత్యువాత
- ప్రభుత్వం నుండి అందని వైద్యం
- ఈ గ్రామ అనారోగ్యంపై దృష్టి పెట్టని జిల్లా వైద్యాధికారి

**(దుర్గం విజయ్ బాబు- సిరిసిల్ల ప్రశ్న న్యూస్ బ్యూరో)**



పల్లె అనగానే మనకు తక్కున గుర్తుకు వచ్చేది పచ్చని పొలాలు, చెరువు, కాలుష్యం లేని పల్లె వాతావరణం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో గుర్తుకు వస్తాయి. స్వచ్ఛమైన గాలికి, నీటికి, మనుషులకు మమతలకు పెట్టింది పేరు ఆపలే. అందమైన ప్రకృతికి మారుపేరు సంస్కృతి సంప్రదాయాలకు చిరునామా, రైతన్నల కష్టంతో పచ్చదనంతో అలలారుతుంది ఆ నేల తల్లి, కాలుష్యరహిత పల్లెకు క్యాన్సర్ భూతం పట్టిపీడిస్తుంది.విధిలేని పరిస్థితుల్లో ప్రజలు కొందరు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. కొన్నేళ్లుగా సమస్య ఉన్నా అటు ప్రభుత్వం ఇటు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో వ్యాధి పీడిత పల్లెలో చావుడప్పు మోగుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో సుమారు 300 జనాభా ఆ పల్లెలో పదుల సంఖ్యలో క్యాన్సర్ మరణాలు సంభవిస్తుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఆ పల్లె వాసులు.ఎక్కువ శాతం వ్యవసాయం, కూలిపనులు చేసుకుని జీవనం సాగిస్తుంటారు.

### క్యాన్సర్ అంటే ఏమిటి.?

సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో జరుగుతాయి. అయితే, కొన్ని కారణాల వల్ల, ఆ కణాలు నియంత్రణ కోల్పోయి, చాలా వేగంగా, అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరుస్తాయి. ఆ స్థితిని క్యాన్సర్ అంటారు. ఈ కణ సమూహాలను 'కణితి'( ట్యూమర్) అని పిలుస్తారు.దేశంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో మొదటి స్థానం గుండె జబ్బులది కాగా, ఆ తరవాత స్థానం క్యాన్సర్‌దే. ప్రపంచ వ్యాప్తంగా, ఏటా కోటి మంది క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. మన దేశంలో, ప్రతి సంవత్సరం సుమారు పదకొండు లక్షల మందికి క్యాన్సర్ సోకినట్లుగా నిర్ధారణ అవుతోంది. నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊపిరి తిత్తుల క్యాన్సర్, కడుపు క్యాన్సర్ వీటిలో మొదటి వరుసలో ఉంటున్నాయి.అయితే, మన దేశంలో క్యాన్సర్ బాధితుల్లో ప్రతి ముగ్గురిలో ఇద్దరికి, వ్యాధి ముదిరిన తరవాతే ఇది నిర్ధారణ అవుతోంది. దీంతో బతికే అవకాశాలు తగ్గిపోతున్నాయి. అవగాహన లేక పోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహల వల్లే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యం అవుతోంది.

### ముందుగా గుర్తించడం ఎలా.?

40 ఏళ్లు దాటిన మహిళలు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రాం పరీక్ష చేయించుకోవాలి. ప్రతి మూడేళ్లకు ఒక సారి ఈ పరీక్ష చేయించాలి. రొమ్ములో ఏదైనా వాపు కనిపిస్తే, లేదా, రొమ్ము నుంచి నీరు కారడం లాంటివి గుర్తిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.మహిళలు పాతిక సంవత్సరాల తర్వాత పాప్ స్మియర్ పరీక్ష చేసుకోవాలి. ప్రతి మూడు నుంచి అయిదు సంవత్సరాలకు ఒక సారి ఆ పరీక్ష చేసుకోవాలి.తెల్ల స్రావం, పొత్తి కడుపులో నొప్పి, నెలసరికి మధ్య రక్తస్రావం, మెనోపాజ్ తరవాత రక్తస్రావం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి.కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే, 40 ఏళు దాటేలోపే ఒక సారి సంబంధిత పరీక్షలు చేసుకోవాలి.నోట్లో ఏదైనా చిన్న పుండు లాగా అయి అది మానకపోతే నిర్లక్ష్యం



చేయకుండా పరీక్ష చేయించుకోవాలి.అసంకల్పితంగా బరువు తగ్గడం, రక్త హీనత, నీరసం, లేదా ఏవైనా లక్షణాలు కనిపిస్తే, ఆలస్యం చేయకుండా వైద్యుల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. రొటీన్ స్క్రీనింగ్, ముందుగానే గుర్తించడం, తొలి దశలోనే చికిత్స చేయడం ద్వారా క్యాన్సర్ మరణాల్లో దాదాపు మూడింట ఒక వంతును అడ్డుకోవచ్చు.

### క్యాన్సర్ కారణాలు?


**నియంత్రించలేనివి:** క్యాన్సర్ ముప్పుల్లో వయసు, జన్యు పరమైన కారణాలు, రోగ నిరోధక వ్యవస్థ వంటి వాటిని నియంత్రించడం కాస్త కష్టం.

**నియంత్రించగలిగేవి:** పొగాకు, మద్యపానం, ఊబకాయం, ఆహారపు అలవాట్లు, ఇన్ఫెక్షన్లు ఈ కోవకు చెందినవి. మన దేశంలో క్యాన్సర్ కారకాలలో 70% నివారించదగినవే. అందులో 40% పొగాకుకు సంబంధించినవి, 20% ఇతర వ్యాధుల వల్ల కలిగేవి, 10% ఇతర కారణాల వల్ల సంభవించే క్యాన్సర్లు.

**పొగాకు:** పొగాకు పద్నాలుగు రకాల క్యాన్సర్లకు కారణం అవుతోంది. పొగాకు పొగలో కనీసం 80 రకాల క్యాన్సర్ కారకాలు (కార్సినోజెనిక్ ఏజెంట్లు) ఉంటాయి. పొగను పీల్చినప్పుడు రసాయనాలు ఊపిరితిత్తులలోకి ప్రవేశిస్తాయి, రక్తప్రవాహంలోకి వెళ్లి శరీరమంతా రవాణా అవుతాయి . అందుకే ధూమపానం లేదా పొగాకు నమలడంతో ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్‌లు మాత్రమే కాకుండా అనేక ఇతర క్యాన్సర్‌లు కూడా వస్తాయి. ఒక వ్యక్తి ఎంత ఎక్కువ ధూమపానం చేస్తారు? ఎంత చిన్న వయస్సులో దీన్ని మొదలుపెట్టారు? ఇవన్నీ క్యాన్సర్ ముప్పు పెంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం పొగాకు వాడకం వల్ల దాదాపు 22% క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయి .

### చికిత్స ఎలా.?

క్యాన్సర్ అనగానే అదేదో చికిత్స లేని జబ్బు అని అనుకుంటూ ఉంటారు. కానీ, ఇప్పటి అధునాతన విధానాలతో తొలి దశలో గుర్తించ గలిగితే కొన్ని రకాల క్యాన్సర్లకు మెరుగ్గా చికిత్స అందించవచ్చు. ఎన్నో రకాల క్యాన్సర్ల బాధితుల్లో జీవిత కాలాన్ని కూడా చాలావరకు పెంచొచ్చు. అయితే,శ క్యాన్సర్ మొదటి దశ నుంచి మూడు, నాలుగవ దశకు ఆరు నెలల నుంచి సంవత్సర కాలంలో పెరుగుతుంది. అందుకే, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స ప్రారంభించడం ముఖ్యం.
క్యాన్సర్‌కు అనేక చికిత్సా విధానాలు ఉన్నాయి. ముఖ్యంగా శస్త్ర చికిత్సతో ఆ కణితిని తొలగించడం. ఒక వేల కణితిని పూర్తిగా



తొలగించగలిగి, క్యాన్సర్ కణాలు లేకుండా చేస్తే, క్యాన్సర్‌కి పూర్తి చికిత్స చేసినట్టు. కానీ అది తొలి దశలోనే సాధ్యం.

**కీమోథెరపీ:** క్యాన్సర్ కణాలతో పోరాడే ఔషధాలను శరీరానికి అందించడం. ఆరోగ్యకరమైన కణాలను కాపాడడానికి దీన్ని సైకిల్స్ రూపంలో కొన్ని కొన్ని రోజులకు ఇస్తారు. జుట్టు రాలిపోవడం, వాంతులు వంటి అనేక దుష్ప్రభావాలు దీనితోళ **వస్తుంటాయి. రేడియోథెరపీ:** రేడియేషన్ ద్వారా క్యాన్సర్ కణాలను హతమార్చే పద్ధతి ఇదీ. ఈ మధ్య కాలంలో ఆరోగ్యంగా ఉన్న కణాలకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి, ఎన్నో అధునాతన పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. దీని వల్ల ఒళ్లంతా మంటలు, చర్మంపై మచ్చలు, వంటి అనేక దుష్ప్రభావాలు కలుగవచ్చును.కొన్ని రకాల క్యాన్సర్లకు, తీవ్రతను బట్టి, ఈ మూడు చికిత్స విధానాలను కలిపి కూడా అందించే అవకాశం ఉంది.చికిత్స పూర్తి అయిన తరవాత కూడా మళ్ళీ కొద్ది రోజులకు, క్యాన్సర్ లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, మధ్య మధ్యలో పరీక్షలు చేసుకుంటూ ఉండాలి.అశాస్త్రీయ చికిత్సా పద్ధతులను పాటించే ప్రయత్నంలో, చికిత్స ఏ మాత్రం ఆలస్యం చేసినా, నిర్లక్ష్యం చేసినా ప్రాణాపాయం అని గుర్తించాలి.ఇతర దేశాలతో పోలిస్తే, మన దేశంలో క్యాన్సర్ బాధితుల శాతం తక్కువ ఉన్నప్పటికీ, తొలి దశలో గుర్తించలేక పోవడంతో క్యాన్సర్ మరణాల శాతం ఎక్కువగా నమోదు అవుతోంది.కాబట్టి, క్యాన్సర్ ముప్పులను తగ్గించుకుంటూ, లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేసుకొని, వైద్యుల సలహా మీద, తగిన చికిత్స పొందాలి. లేదంటే, ముందుముందు క్యాన్సర్ వల్ల సంభవించే మరణాల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.

### ఆ పల్లెలో వందేళ్ల పైబడి జీవించిన వాళ్ళు ఉన్నారు..

ఆ పల్లెలో కొంతమంది 108, 104, 106 సంవత్సరాలు జీవించిన దాఖలాలు కూడా ఉన్నాయని ఆ పల్లె వాసులు చెబుతున్నారు. ఇప్పటికీ కొంతమంది 100 సంవత్సరాలు పైబడిన వారు ఉన్నారంట. క్యాన్సర్ కారణంగా మరణించిన వారిలో 22 సంవత్సరాల యువకుడి నుండి మొదలు 70 సంవత్సరాల పైబడిన వృద్ధుల వరకు పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. మరో నలుగురైదుగురు క్యాన్సర్ బారిన పడి ఉన్నారు.

### మా అందమైన పల్లెకు ఏమైందో తెలుస్తలేదు: కనకట్ల మహేందర్

మా అందమైన పల్లెకు ఏమైందో అర్థం కావడం లేదు. ఇప్పటివరకు 18 మంది వరకు క్యాన్సర్ బారినపడి మరణించారు. మా చిన్న నాన్న, వదిన, తమ్ముడు ఇలా ఒక్కొక్కరు క్యాన్సర్ బారినపడి మరణిస్తున్నారు. మా పల్లెకు ఏమైందో ప్రభుత్వం తెలుసుకోవాలని మా పల్లె తరుపున కూర్చున్నాం. వైద్య బృందాలను పంపి క్యాన్సర్ రావడానికి కారణం ఏంటి అని తెలుసుకొని, పరీక్షలు చేసి మా పల్లెను ఆదుకోవాలని వేడుకుంటున్నాం.

## దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో

# మొదటి ప్రధాన్యత ఇవ్వాలి

**- దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి**



బోయిన్ పల్లి (ప్రశ్న న్యూస్) ఈనెల 27న రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్ట్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు తెలిపారు. మంగళవారం నాడు బోయినపల్లిలోని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, అరుంధతి హాస్పటల్ చైర్మన్, మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా, దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ముత్యపాగా శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు రాయుడు, రఘురాజు, ప్రవీణ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు తెలుగు జర్నలిస్ట్ సంఘం ఆసరా

**విజయవాడలో ఆహారం, నీరు పంపిణి**

**కేఎంబి ఫౌండేషన్ సహకారంతో ఆహారం, నీటి క్యాన్'లు సరఫరా**



విజయవాడ (ప్రశ్న న్యూస్) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఆకస్మిక వరదలు తీవ్రంగా నష్టపరించింది. ఈ మేరకు విజయవాడ నగరంలోని వైయస్సార్ కాలనీ, రాయనప్పాడు, పైడూరిపాడు గ్రామాల్లో జర్నలిస్టులు బాధితులకు ఆహారం , మంచి నీరు పంపిణి చేశారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, ఉపాధ్యక్షులు బోడపాటి సుబ్బారావు బృందం మంగళవారం ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.గత పది రోజులుగా వరద నీటిలో ఇబ్బంది పడుతున్న రాయనిపాడు, పైడూరిపాడు, వైయస్సార్ కాలనీల్లో రహదారులు కొన్ని చోట్ల ధ్వంసం అయ్యాయి. మరికొన్ని రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకోవడం విజయవాడ వాసులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.టిజేఎస్ఎస్ పర్యటించిన ప్రాంతాల్లో బాధితులు తమకు మంచి నీటి సమస్య ఎక్కువగా ఉందని చెప్పారని టీజేఎస్ఎస్ ప్రెసిడెంట్ రంగనాయకులు అన్నారు.ఇదే సమయంలో ఏపీ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమవంతు సాయం చేస్తున్నా ప్రకృతి విలయానికి ప్రజలకు జరిగిన నష్టం ఎవరూ తీర్చలేనిదన్నారు.

**ఆహారం, 5 లీటర్ల వాటర్ క్యాన్లు అందజేత..**



వరదలో చిక్కుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం గత వారం రోజులుగా ఆహారం, మంచినీరు అందిస్తున్నట్లు తెలిపారు.మంగళవారం పెదకాకానిలో కేఎంబి ఫౌండేషన్ సహకారంతో వరద బాధితులకు 5 లీటర్ల మంచి నీటి క్యానులు, భోజనం అందిస్తున్నామన్నారు.కేఎంబి ఫౌండేషన్ ప్రతినిధులు చాలా బాధ్యతతో తమకు సహకరించారని , వారికి ధన్యవాదాలు అని రంగనాయకులు అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్నేహితులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల నిరసన

**విశాఖపట్నం** స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కార్మిక సంఘాలు నిరసనకు దిగాయి. జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి వామపక్ష నేతలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేసారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపకపోతే ప్రజా పోరాటానికి సిద్ధం అంటూ హెచ్చరించారు. నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నేతలను పోలీసులు అడ్డుకున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపుతామని చెప్పి చంద్రబాబు మోడీ అధికారంలోకి వచ్చారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారు..? మేము చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం సహకరించడం లేదని ఆరోపించారు.

## బాలుడికి ఆర్థిక సహాయం

**నిర్మల్** నిర్మల్ పట్టణంలోని కస్బా ఉన్నత పాఠశాలలో 13 ఏళ్ల శ్రీరామ్ అనే విద్యార్థి గుండెజబ్బుతో బాధపడుతున్నాడు. ఇతనికి ఇటీవల డైస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో గుండెకు హైదరాబాదులోని కేర్ హాస్పిటల్ చికిత్స చేయాల్సి ఉందని వైద్యులు సూచన చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడు తండ్రి హైదరాబాద్ వెళ్లడానికి రవాణా చార్జీలు లేక వెల్లలేకపోతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కడారి నరేష్ 5000 రూపాయలు సమకూర్చారు. ఈ డబ్బును సోమవారం జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ , ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, డైస్ కౌన్సిలర్ రామచందర్ అందజేశారు.

## ప్రెస్ క్లబ్ వద్ద సున్నం చెరువు బాధితుల ధర్నా

**హైదరాబాద్** చిన్నచితక ఉద్యోగాలు చేసుకుంటూ కొనుగోలు చేసిన తమ ఇళ్ళను ప్రభుత్వమే నేలమట్టం చేయడం ఏమిటని సున్నం చెరువు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విద్యార్థుల రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశ అనంతరం రోడ్డుపైకి వచ్చిన బాధితులు ఒక్కసారిగా దిగారు. ప్రభుత్వ అధికారుల అనుమతితో నిర్మించుకున్న తమ ఇళ్ళను ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రెస్ క్లబ్ ముందు ధర్నాకు దిగారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించేందుకు ప్రయత్నించారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించి ఉన్న పోలీసులు విద్యార్థుల రాజకీయ పార్టీ నాయకులను ఆందోళన దిగిన బాధితులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ట్యాంక్ బండ్‌పై నిమజ్జనం నిషేధం

**హైదరాబాద్** ఈ సారి ట్యాంక్బండ్పై నిమజ్జనం చేయొద్దని గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అమలు చేస్తున్నారు.

ఈ మేరకు అక్కడ బ్యానర్స్ ఏర్పాటు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకే ట్యాంక్ బండ్పై నిమజ్జనానికి ఎలాంటి అనుమతి ఇవ్వడం లేదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.ఎన్టీఆర్, పీవీ మార్గ్ నెక్లెస్ రోడ్డులలో నిమజ్జనం కోసం అధికారులు భారీ క్రేన్లను ఏర్పాటు చేశారు.

## సెక్రెటరీని నిర్బంధించిన గ్రామస్తులు

**భద్రాద్రి కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం రాచుల పల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ రంగుల రవి విధుల్లో అలసత్వం వహిస్తున్నాడని ఆగ్రహించిన గ్రామస్తులు సెక్రటరీని పంచాయతీ ఆఫీసులో నిర్బంధించి రూముకు తాళం వేశారు.రోజుల తరబడి భారీ వర్షాలు కురుస్తూ ఊరంతా జ్వరాల బారిన పడ్డారని, రోడ్లన్నీ బురదమయం అయితే కనీసం ఊర్లో బ్లీచింగ్ కూడా కొట్టించడం లేదని, గ్రామపంచాయతీ కార్యాలయం ముందే పెద్ద బురదగుంట ఉన్నాకుడా సెక్రెటరీ స్పందించడం లేదని ఆందోళన చేపట్టారు. విధులకు సైతం సరిగ్గా హాజరవడం లేదని, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అనుమతులు లేకుండా
# 5 అంతస్తుల అక్రమ నిర్మాణం

- పత్రికలో కథనం వచ్చిన స్పందించని జోనల్ కమిషనర్ రవి కిరణ్
- నార్త్ జోన్ పరిధిలో అవినీతి అక్రమాలదే రాజ్యం
- అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో డిప్యూటీ కమిషనర్, జోనల్ సిపి నిర్లక్ష్యం
- ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్న పట్టించుకోని కమిషనర్ ఆమ్రపాలి
- సికింద్రాబాద్ జోన్ ను అవినీతి రాజ్యాంగ మార్చిన స్పందించని అధికారులు


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
22 Aug 2024 - Page 2
https://epaper.prajaprashna.com/clip/39393

చిన్న గల్లీ పెద్ద నిర్మాణం

అక్రమ నిర్మాణాల పై అధికారుల స్పందన ఏది.?

- చైన్ మెన్ల అవినీతి తో నే అక్రమ నిర్మాణాలు
- కాలక్షేపంగా మారిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ కూల్చివేతలు
- రంగులు వేసిన తర్వాత నోటీసులు జారీ చేస్తున్న వైనం

సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి నార్త్ జోన్ పరిధిలో పాలన అస్తవ్యస్తంగా మారింది. అవినీతి అక్రమాలపై నార్త్ జోన్ జాయింట్ కమిషనర్ రవి కిరణ్ స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం మరిచారా.? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల బాధ్యతారాహిత్యంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. సీతాఫలం డివిజన్ పరిధిలో ఎదురింటి నెంబర్ 11-3-377/4/ఏ/2 చిన్న గల్లీలో ఐదు అంతస్తుల అక్రమ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని ఓ చైన్ మెన్ ...

అసలు నోటీసులు ఇస్తున్నారా.?

సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది డ్యూటీ ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారని అక్రమ నిర్మాణం జరుగుతుంటే అక్రమ నిర్మాణంను గుర్తించి అప్పుడే నోటీసులు ఇవ్వాలి. కానీ అధికారులు, సిబ్బంది అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి లక్షల్లో లంచాలు తీసుకొని కేవలం ఒక నోటీసు జారీ చేసి మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా ప్రజలు ఫిర్యాదు చేస్తే లేదా పత్రికల్లో కథనాలు వస్తే అప్పుడు రెండవ నోటీసు జారీ చేస్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో నోటీసులు ...

... అయిన తర్వాత రంగులు వేసిన తర్వాత నోటీసులు ఇవ్వడం అంటే అధికారులు, సిబ్బంది ఎంత స్థాయిలో అమ్ముడుపోతున్నారో ఉన్నతాధికారులకే తెలియాలి. ఉన్నత అధికారులు కను సైగల్లోనే ఈ అక్రమ నిర్మాణాల దందా సాగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి.





**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో పాలన పూర్తిగా పడకేసింది. ఒకపక్క జోనల్ కమిషనర్ మరోపక్క డిప్యూటీ కమిషనర్లు అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం మోపడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. డివిజన్ పరిధిలోని స్కందగిరి ఆలయం వెనకాల ఎలాంటి అనుమతులు లేకుండా చిన్న గల్లీలో 5 అంతస్తుల అక్రమ నిర్మాణం చేస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది లక్షలలో లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకపక్క అవినీతిపై ఉక్కుపాదం అంటూ హైడ్రా హల్ చల్ చేస్తుంటే మరోపక్క అవినీతి అక్రమాలకు మేము తోడున్నామంటూ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు నగరవ్యాప్తంగా అక్రమ నిర్మాణాల జోరుని కొనసాగిస్తున్నారు. మున్సిపల్ శాఖకు ముఖ్యమంత్రి ఆధిపత్యం వహిస్తున్న అవినీతిని కట్టడి చేయడంలో జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్, ప్రిన్సిపాల్ సెక్రెటరీలు పూర్తిగా విఫలం చెందుతున్నారు. ప్రభుత్వానికి రావలసిన కోట్ల ఆదాయం గడ్డికొడుతూ అధికారులు లంచాలే పరం ఆవదిగా తమ ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్ జోన్ పరిధిలోని ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి ఈ జోన్ పరిధిలో ఉన్న సర్కిళ్లలో టౌన్ ప్లానింగ్ అధికారులను కట్టడి చేయడంలో డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్లు పూర్తిగా విఫలం చెందుతున్నారు. అధికారులు ఏసీ గదులకే పరిమితమై అక్రమాల అవినీతిలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని చివరికి శానిటేషన్ వ్యవస్థను కూడా గాలికి వదిలేశారన్న ఆరోపణలు ఉన్నాయి. పత్రికలలో వచ్చిన కథనాలపై అధికారులు స్పందించకుంటే ఇక వారు ఏ ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారో వాళ్ళ విజ్ఞతకే తెలియాలి.

### ఎలాంటి అనుమతులు లేని
### 5 అంతస్తుల అక్రమ నిర్మాణం..

ప్రస్తుతం జిహెచ్ఎంసి నియమ నిబంధనలు కఠినంగా మారాయి. గతంలో అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు చేయాలంటే కంప్లైంట్ లెటర్ లేదా పత్రికలో కథనాలు వస్తే అధికారులు స్పందించి ఆగ మేఘాల మీద కఠిన చర్యలు తీసుకునేవారు దానికి తోడు ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ లతో వాట్సాప్ లో ట్విట్టర్లు రావడంతో ఫిర్యాదులు చేయడం సులువుతారమైంది కానీ అధికారులు మాత్రం గతంలో కంటే మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాళ్లకు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అంతో ఇంతో సోషల్ మీడియా పై స్పందన ఉండేది కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సోషల్ మీడియాలో ఫిర్యాదులు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్లకు సహకరించే అధికారులకు పూర్తి స్వేచ్ఛ లభించింది.

ఉన్నత అధికారులు సైతం మౌనం వహించుచుండడం కలిసి వస్తుంది. సీతాఫలమండి లోని ఎదురింటి నెంబర్ 11-3-337/4/ఎ/2 ముందు ఎలాంటి అనుమతులు లేకుండా 5 అంతస్తులు నిర్మాణం జరిగిందంటే అక్కడ విధులు నిర్వహించే చైన్ మెన్ లు, న్యాక్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్ ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు సిబ్బంది లంచాలకు అమ్ముడుపోవడం వల్లే అనుమతులు లేకుండా 5 అంతస్తుల నిర్మాణం జరగడం శోచనీయంగా మారిందన్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులపై ఉన్నత అధికారులు స్పందించకపోవడం వీళ్ళ అవినీతిని రెట్టింపు చేస్తుంది.

### పత్రికలో కథనం వచ్చిన స్పందించని జోనల్ కమిషనర్ రవికిరణ్

ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న 5 అంతస్తుల ఈ అక్రమ నిర్మాణంపై ప్రజా ప్రశ్న దినపత్రికలో గత నెల 22వ తేదీన కథనం వచ్చిన సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది లో ఎలాంటి చలనం లేకపోవడం వెనుక భారీగా మామూళ్లే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయిఎం టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులు లంచాలు తీసుకుని ఈ అక్రమ నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తున్నారని ఇప్పటివరకు కేవలం ఒకే నోటీసు ఇచ్చి కాలక్షేపం చేస్తున్నారంటే ఎంత భారీ స్థాయిలో లంచాలు తీసుకున్నారో ఉన్నత అధికారులకే తెలియాలి. ఇలా ఉన్నత అధికారులు సిబ్బంది ఏకమై ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని గండికోడుతూ అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారు నార్త్ జోన్ పరిధిని ఇప్పటికైన జోనల్ కమిషనర్ రవికిరణ్ స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారో లేక నా వాటా నాకు ఇస్తే చాలని మనం వహిస్తారు వేచి చూడాలి.

### భవనం పైనుంచి దూకి
## వివాహిత ఆత్మహత్య

**సికింద్రాబాద్** బేగంపేట లోని కోరల్ అపార్ట్ మెంట్ నుంచి దూకి వివాహిత అత్మహత్య చేసుకుంది. మృతురాలు గత కోన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. భర్త హరిత్ ప్రభు బ్యాంకు మెనెజన్ గా పనిచేస్తున్నాడు. దంపతులు కొద్ది రోజుల క్రితం చెనై నుంచి నగరనికి వచ్చారు. అత్త చనిపోవడంతో డిప్రెషన్ లో ఉన్న భార్యకు ప్రైవెట్ ఆసుపత్రి లో చికిత్స ఇప్పిస్తున్నారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో బిల్డింగ్ మీద నుంచి దూకి అత్మహత్య చేసుకుంది.

## తుమ్మలకుంట కబ్జాపై లోకాయుక్త విచారణ

**మహేశ్వరం** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తుమ్మలకుంట కబ్జాకు గురైందని, ఎఫ్టిఎల్ బఫర్ జోన్ సర్వే చేయడానికి వచ్చిన లోకాయుక్త ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల ముందు రైతులు స్థానిక నేతలు ఆందోళనకు దిగారు. చెరువు ఎక్కడుందో గుర్తించాలని అధికారులతో నేతలు రైతులు వాగ్వాదానికి దిగారు....

## కైలాసగిరి కొండపై బస్సు ప్రమాదం

**విశాఖపట్నం** విశాఖ కైలాసగిరి కొండపై బస్సు ప్రమాదం జరిగింది. బ్రేక్స్ ఫెల్యూర్ కావడం తో ఘటన జరిగింది. పై నుండి మొదటి మలుపు తిరుగు తుండగా ప్రమాదం జరిగింది. డ్రైవర్ చాకచక్యంగా ప్రమాదం జరగకుండా పక్కన ఉన్న గోడకు గుద్దేసాడు. ప్రమాదంలో 16 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు.

## ఏటీఎం దొంగ అరెస్టు

**ఏలూరు** ఏలూరు జిల్లాలో ఏటీఎం దొంగతనం కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 46 వేల రూపాయలు రికవరీ చేసినట్లు ఏలూరు డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ తెలిపారు డీఎస్పీ కార్యాలయంలో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాకు చెందిన ఐ పోలవరం గ్రామానికి చెందిన వ్యక్తి పళ్ళ సురేంద్ర కుమార్ అనే వ్యక్తి మీద 60 కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు సదరు ముద్దాయి కైకలూరు లోని ఏటీఎం దగ్గర ఒక వృద్ధున్ని మోసం చేసి అతని పిన్కోడ్ సహాయంతో డబ్బులు డ్రా చేసుకుని వెళ్లిపోయినట్లు కేసు నమోదు అయింది. దీంతో ఏలూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రవణ్ కుమార్ ఆదేశాల ప్రకారం కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ పి కృష్ణ సలహాలతో సదరు ముద్దాయిని కైకలూరులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద తెలిపారు. ముఖ్యంగా ఏటీఎంల దగ్గర వృద్ధులు మహిళలు అపరిచిత వ్యక్తులను నమ్మి ఏటీఎం కార్డు పిన్కోడ్లు చెప్పవద్దని సూచించారు అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా ఏలూరు నగరంలో మూడు చోట్ల గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేశామని దీనికి సంబంధించి రెవెన్యూ పోలీసు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు ప్రజలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తగు చర్యలు తీసుకుంటూ ప్రభుత్వానికి సహకరించాలని డిఎస్పి తెలిపారు.

## పిఠాపురంలో సహాయక శిబిరాలనుఏర్పాటు చేయాలి

**పిఠాపురం** పిఠాపురం నియోజకవర్గంలో వరద బాధితులకు ముందుగానే శిబిరాల్ని ఏర్పాటుచేసి,అక్కడ వారికి అవసరమైన త్రాగునీరు,ఆహారం,వైద్యం సహాయక చర్యలు అందించి ఆదుకోవాలని వైఎస్సార్సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.పిఠాపురంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు.పార్టీ శ్రేణులు కూడా వరద బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వంగా గీతావిశ్వనాథ్ మీడియాతో మాట్లాడారు.. సమావేశంలో గండేపల్లి బాబీ,రావుల మాధవరావు,బత్తుల సాయి,ఉలవల భూషణం,కొత్తెం దత్తుడు పెదపాటి రాజేశ్,సామరౌతు లలిత,గ్రంధి గణేశ్,పితాని కాశీ,వరదా శేషు తదితరులు పాల్గొన్నారు

## వైరా చెరువును పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం** కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ వైరా చెరువును సందర్శించి చెరువులో తెప్పపై తిరిగారు. తరువాత స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తనిఖీ చేసారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శిథిలావస్థ కళాశాల భవనాలు, మరుగుదొడ్లను స్థానంలో కొత్తవి కట్టాలని సూచించారు. కొత్త భవనాలకు నిర్మాణానికి అయ్యే ఖర్చు నివేదిక ఇవ్వాలని అధికారులరనె ఆదేశించారు.

## తాలిపేరుకు వరద ప్రవాహం

**భద్రాద్రి కొత్తగూడెం** చర్ల మండల పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం పోటెత్తింది. ఇన్ ఫ్లోగా వస్తున్న 1,30,470 క్యూసెక్కులు. ప్రాజెక్టు 25 గేట్లలో 24 గేట్లను ఎత్తి ఫ్రీఫ్లోగా 1,27,135 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ ప్రస్తుత నీటిమట్టం 72.35 మీటర్లు

## పాల వ్యాను బోల్తా

**మిర్యాలగూడ** నల్గొండ జిల్లా మిర్యాలగూడ అద్దంకి నార్కట్ పల్లి బైపాస్ మిర్యాలగూడ కు చెందిన వివిఎన్ఆర్ కంపెనీకి సంబంధించిన మినీ బొలెరో పాల వ్యాను కావలి నుండి నార్కట్ పల్లి వెళుతున్న క్రమంలో నందిపాడు రోడ్డు లోని ఓ ఆటోను ఓవర్టేక్ చేయబోయిన క్రమంలో అదుపుతప్పి కింద పడింది. ప్రమాదవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. కానీ పాల వ్యాను కింద పడిపోవడంతో వ్యాన్ లోని పాలు నేల పాలు అవుతున్న క్రమంలో ప్రజలు తండోపతండాలుగా ఎగబడి ఎవరికి కావాల్సినంతగా వాళ్ళు బాటిల్లు బకెట్లలో పాల ను తీసుకెళ్లడంతో అక్కడున్న వారికి ఆశ్చర్యాన్ని గురిచేసింది. సమాచారం తెలుసుకున్న పట్టణ టు టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో వ్యాను ను పక్కకు పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా క్లియర్ చేశారు.

## ఎమ్మెల్యేతో చెక్కుల పంపిణీ

**పాములపాడు** రాష్ట్రవ్యాప్తంగా వరదల కారణంగా దెబ్బతిన్న దాదాపు 400 గ్రామపంచాయతీలకు, ఒక్కో పంచాయతీకి లక్ష రూపాయల చొప్పున డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ విరాళం ప్రకటించారు. అందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం భానుముక్కల గ్రామపంచాయతీకి లక్ష రూపాయలు, వేంపెంట గ్రామ పంచాయతీకి లక్ష రూపాయలు చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం కూటమి టీడీపీ ఎమ్మెల్యే గిత్త జయసూర్య, జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు చేతుల మీదుగా గ్రామ సర్పంచులు మరియు కార్యదర్శిలకు అందజేశారు. తన సొంత డబ్బులతో వర్షాల కారణంగా నష్టపోయిన పంచాయితీలకు ఆదుకోవడం గర్వకారణమని చింత సురేష్ అన్నారు.డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పంచాయితీలకు లక్ష రూపాయలను విరాళంగా ఇవ్వడం స్వగతిస్తున్నట్లు ఎమ్మెల్యే జయసూర్య అన్నారు.

## నిమజ్జనంలో ఘర్షణ

**పత్తికొండ** కర్నూలు జిల్లా పత్తికొండలో ఘర్షణ చోటు చేసుకుంది.గణేష్ నిమజ్జన వేడుకల్లో దాడులు చేసుకున్నారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్లదాడులు చేసుకున్నారు,ఈ దాడిలో పోలీసులకు రాళ్ల దెబ్బలు తగిలాయి, ఇద్దరు వ్యక్తులకు తలలకు గాయాలయ్యాయి.
విద్యుత్ నిలిచిపోవడంతో ఇరు వర్గాలు దాడులకు తెగబడ్డారు,పరిస్థితి చేయి దాటడంతో పోలీసులు లాఠీ చార్జ్ చేశారు పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు దాడులకు కారణమైన వారినిపోలీసులు విచారిస్తున్నారు.

### సందర్శకులు చూస్తుండగానే
## వెనక్కి వెళ్లిన సముద్రం

**- 8 వందల మీటర్ల పైబడి వెనక్కి**

**పిఠాపురం** నిత్యం సముద్రపు అలలతో ఎగసిపడే ఉప్పాడ సముద్రం సందర్శికులు బీచ్ లో ఉండగానే ఒక్కసారిగా వెనక్కి వెళ్ళింది. సోమవారం సాయంత్రం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం యు కొత్తపల్లి మండలం ఉప్పాడ సముద్రం ఒక్కసారిగా సుమారు 8 వందల మీటర్లు వెనక్కి వెళ్ళింది. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, బీచ్ సందర్శకులు ఒక్కసారిగా అవ్వకపోతున్నారు. నిత్యం ఎగసిపడుతూ బీచ్ రోడ్డుపై చేరుకునే అలల తాకిడి లేకపోవడంతో ప్రయాణికులు, స్థానిక మత్స్యకారులు,.బీచ్ సందర్శకులు సముద్రం వెనక్కి వెళ్లిందంటే రానున్న రోజుల్లో మరింత విపత్తు సంభవించే సందర్భం ఉండవచ్చని తెలుపుతున్నారు.సుబ్బంపేట, ఎస్ పి జి ఎల్ శివారు వద్ద సముద్ర తీరం వెనక్కి వెళ్లడంతో ఒకపక్క భయాందోళన గురైనప్పటికీ,,అదే చోట మత్స్యకార పిల్లలు తీరం వద్దఆటలాడుకుంటు న్నారు.ఒకపక్క తుఫాను,ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు. సముద్రం నీటిమట్టం పెరుగుదల కల్పించాలని,అలాంటిది సముద్రం వెనక్కి వెళ్లడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని పలువురు మేధావులు తెలియపరుస్తున్నారు. సముద్రం వెనక్కి వెళ్లిన చోట గతంలో ఎప్పుడు వెళ్లలేదని స్థానికులు చెబుతున్నారు.. ఒకవేళ ఆటుపోటుల వల్ల ఇలా జరిగిందా మరి ఏమైనా విపత్తు సంభవిస్తుందా అన్న కోణాల్లో ఆలోచనలో పడ్డారు. ఏదేమైనా సముద్రం వెనక్కి వెళ్లడంతో స్థానిక మత్స్యకారులు, ప్రజలు, సందర్శికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## ఏలేరు జలాశయం నుంచి నీరు విడుదల

**ప్రత్తిపాడు** ఏలేరు జలాశయం నుంచి విడుదల చేస్తున్న నీటి ప్రవాహం ఈ రాత్రికి ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్ శన్మోహన్ సగిలి కోరారు. ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం 24.11 టిఎంసిలు కాగా ప్రస్తుతం 23.23 టీఎంసీలు రిజర్వాయర్లో ఉందని, పై నుండి 46,405 క్యూసెక్కుల నీరు రాగా 25,275 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని తద్వారా పల్లపు ప్రాంతాల లోకి నీరు ప్రవహించే అవకాశం ఉన్నందున ముందుగా ప్రజలు అప్రమత్తంగా ఉండి పునరావస కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు . ప్రజలకు ఏటువంటి ఇబ్బంది కలిగినా వెంటనే సంబంధిత తాసిల్దార్ లకు సమాచారం అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు.

## సముద్రంలో యువకుడు గల్లంతు

**వాగాడు** ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడు మండలం తూపిలి పాలెం లో సముద్రం తీరంలో వినాయక నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. గణేష్ నిమజ్జనానికి వచ్చిన ముగ్గురు యువకులు ప్రమాదవశాత్తు గల్లంతు కాగా వారిలో ఇద్దరు యువకులను పోలీసులు కాపాడారు. మరో యువకుడు ఆచూకీ లభ్యం కాలేదు. గల్లంతైన వ్యక్తి నాయుడుపేటకు చెందిన మునిరాజా గా పోలీసులు గుర్తించారు. నాయుడుపేట నుండి వచ్చి గణేష్ నిమజ్జనం చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. గల్లంతైన మరో ఇద్దరు యువకులను పోలీసులు చికిత్స నిమిత్తం స్థానిక బాలిరెడ్డి పాలెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. గల్లంతయిన మునిరాజా కోసం మెరైన్ సిబ్బందితో కలిసి పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.

## ఎల్లమ్మ ఆలయంలో చోరీ



**మేడ్చల్** శామీర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మూడిచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడిలో అర్ధరాత్రి చోరీ జరిగింది. సుమారు 1,50,000 విలువగల బంగారం వెండి ఆభరణాలు చోరీ గురయ్యా అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి ముక్కుపుడక, శతగోపం, పళ్లెం, కిరటాలు తదితర వస్తువులు చోరీ జరిగాయి. ఆలయానికి ఉన్న రెండు ప్రధాన ద్వారాలు తాళాలు విరగ్గొట్టి దుండగులు చోరీకి పాల్పడ్డారు

# విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు

- విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించుకుందాం
- బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్



**బద్వేలు** విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై ఏఐటియుసి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా బద్వేల్ పట్టణంలో అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర ఏఐటియుసి బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో కార్మికులతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్,మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మాలని దురుద్దేశాన్ని విడనాడాలని స్టీల్ ప్లాంట్ కి మరిన్ని గనులు కేటాయించి స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని కేంద్ర ప్రభుత్వం .నిరంకుశంగా ఆంధ్రాలో ఉన్నటువంటి ఒకే ఒక భారీ పరిశ్రమ స్టీల్ ప్లాంట్ ని అమ్మాలని చూస్తే కార్మిక సంఘాలు చూస్తూ ఊరుకో అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు .........1000 రోజులకు పైగా విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం దీక్షలు కొనసాగిస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరిస్తుందని ఆయన అన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై అందం కలుపుకొని ఉద్యమం కొనసాగిస్తామని వారు తెలిపారు,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే భాగంగా విశాఖ ఉక్కు కర్మాగారానికి స్వంత గనులు కేటాయించకుండా తీవ్ర నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ కు విభజన చట్టంలోని హామీలో భాగంగా కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.బంగ్లాదేశ్ ప్రజలు ఎలాంటి సంక్షోభాన్ని ఎదుర్కుంటున్నారో, అలాంటి పరిస్థితులే భారతదేశంలో మోడీ ప్రభుత్వం సృష్టించిందని, దీనికి అదనంగా పరమత ద్వేషం పెరిగి కలిసిమెలిసి ఉండే ప్రజాలమధ్య విద్వేషాలు సృష్టిస్తూ దేశాభివృద్ధికి మతోన్మాద విధానాలు ఆటంకంగా మారాయని తెలిపారు.

నిత్యావసరాల ధరలు అదుపునకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఉపాధి కల్పించే ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం ద్వారా ఆదాయం పొందాలనే దివాళాకోరు విధానాలు అమలుపరుస్తామని గొప్పగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేసి, కనీస వేతనం 26వేలు చెల్లించాలని, రైతాంగ పంటలకు గిట్టుబాటుధర చట్టం చేసి రైతుల ఆత్మహత్యలు నివరించాలని, నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు తగ్గించి, పెట్రోల్, డీజిల్ జిఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో 18 లక్షల ఖాళీ పోస్టులను తక్షణం భర్తీచేసి, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మినీ లారీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు రవీంద్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్ మధు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేంద్ర గోపాల్ కార్మిక నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనానికి ట్రాఫిక్ మళ్లింపు

**హైదరాబాద్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు.. ముంబై తర్వాత అత్యంత ఘనంగా గణేషుడికి నవరాత్రులు పూజలు జరిపి.. వినాయకచవితిని గ్రాండ్ సెలబ్రేట్ చేసుకుంటారు హైదరాబాదీలు. వీధి వీధికొక గణేష్ మంటపాన్ని ఏర్పాటు చేసి.. వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి.. 9 రోజులపాటు మాంసాహారం, మద్యం ముట్టకుండా ఎంతో కన్నులపండువగా పూజలు నిర్వహిస్తారు. తెల్లవారుజామునుంచే గణేషుడి ప్రత్యేక పాటలతో హోరెత్తిస్తారు. ఇక నిమజ్జనం రోజైతే చెప్పనక్కర్లేదు. నగరమంతా తీన్ మార్ డప్పులు, స్టెప్పులతో మారుమోగిపోతుంది. అన్నింటికంటే ఆఖరున ఖైరతాబాద్ గణేషుడి నిమజ్జనం చేస్తారు. నగరం నలుమూలల్లో ఉన్న గణేష్ మంటపాల నుంచి వినాయక విగ్రహాలను ట్యాంక్ బండ్ లోనే నిమజ్జనం చేస్తారు.3, 5, 7, 9 రోజులలో వినాయకుడిని గంగమ్మతల్లిలో నిమజ్జనం చేస్తారు. గణేష్ నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగకుండా పోలీసులు నేటి నుంచి కొన్ని మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రాఫిక్ ను డైవర్ట్ చేశారు. వాహనదారులు ఈ విషయాలను తెలుసుకుని సహకరించాలని కోరారు.సెప్టెంబర్ 10 నుంచి 16వ తేదీ వరకూ నెక్లెస్ రోడ్ పీవీఎన్ మార్గ్ లో నిమజ్జనాలు జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ ను డైవర్ట్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి అర్ధరాత్రి వరకూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు

1.కర్బల మైదానం నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను సైలింగ్ క్లబ్ మీదుగా కవాడిగూడ క్రాస్ రోడ్స్ వైపు మళ్లించారు.లిబర్టీ లేదా ఖైరతాబాద్ వైపు వెళ్లే వాహనదారులు కవాడిగూడ క్రాస్ రోడ్స్, డీబీఆర్ మిల్స్, వార్త లైన్, స్విమ్మింగ్ పూల్, బండ్ల మైసమ్మ, ధర్నా చౌక్, ఇందిరాపార్క్ క్రాస్ రోడ్స్, ఆర్కే మ్యాథ్, కట్ట మైసమ్మ జంక్షన్, అంబేద్కర్ స్టాచ్యూ, తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఇక్బాల్ మినార్ వైపుగా వెళ్లాలని సూచించారు. అలాగే ట్యాంక్ బండ్ నుంచి పంజాగుట్టవైపు వెళ్లే వాహనాలను రాణిగంజ్, మినిస్టర్ రోడ్, బేగంపేట్ మీదుగా పంజాగుట్ట వైపు మళ్లించారు.

2. పంజాగుట్ట, రాజ్ భవన్ ల మీదుగా ఎన్టీఆర్ మార్గ్, పీవీఎన్ఆర్ మార్గ్ (నెక్లెస్ రోడ్) వైపు సాధారణ వాహనాల రాకపోకలను ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ పై నుంచి అనుమతించడం లేదు. ఆ వాహనాలను సదన్ కాలేజీ, లక్డీ కా పూల్ మీదుగా మళ్లించారు.

3. అంబేద్కర్ స్టాచ్యూ నుంచి ఎన్టీఆర్ మార్గ్ వైపు వెళ్లే వాహనాలను తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఇక్బాల్ మినార్ వైపు మళ్లించారు.

4. ఇక్బాల్ మినార్ నుంచి ట్యాంక్ బండ్ మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సిన వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్, కట్టమైసమ్మ ఆలయం, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ క్రాస్ రోడ్స్ మీదుగా మళ్లించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

5. కట్టమైసమ్మ తల్లి ఆలయం నుంచి దోభీఘాట్ రూట్ లో వాహనాలను అనుమతించడం లేదు. ఆ మార్గంలో వెళ్లేవారు చిల్డ్రన్స్ పార్క్ మీదుగా డీబీఆర్ మిల్స్, కవాడీగూడ క్రాస్ రోడ్ మీదుగా మళ్లించారు.

6. ముషీరాబాద్ నుంచి సైలింగ్ క్లబ్ వైపు వెళ్లే వాహనాలను కవాడిగూడ క్రాస్ రోడ్స్ మీదుగా డీబీఆర్ మిల్స్ వైపు మళ్లించారు.

7. మినిస్టర్ రోడ్డు నుంచి నెక్లెస్ రోడ్డులో వెళ్లే వాహనదారులు నల్లగుట్ట బ్రిడ్జి మీదుగా కర్బల వైపు వెళ్లాలని సూచించారు.

8. బుద్ధభవన్ నుంచి నెక్లెస్ రోడ్డు వైపు వెళ్లే వాహనాదారులను నల్లగుట్ట బ్రిడ్జి మీదుగా మినిస్టర్ రోడ్డు వైపు మళ్లించినట్లు తెలిపారు.

గణేష్ నిమజ్జనాల్లో వాహనదారులు తమకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు. ఎవరికైనా సందేహాలున్నా, ఎమర్జెనీ ఉన్నా 9010203626 నంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు.

# బెజవాడలో విరిగిన కొండచరియలు..ఒకరు మృతి

**విజయవాడ :** విజయవాడ మాచవరంలో కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. పోలీసులకు సమాచారమివ్వగా వారు ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ఆగస్టు 31న విజయవాడలో కురిసిన భారీ వర్షానికి మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి చెందారు. ఆ తర్వాత దుర్గగుడి ఘాట్ రోడ్డు లోనూ కొండచరియలు విరిగిపడటంతో ఆ మార్గాన్ని అధికారులు మూసివేశారు. అదే రోజున కురిసిన భారీ వర్షానికి విజయవాడ విలయవాడగా మారింది. మైలవరం కొండల్లో పుట్టిన బుడమేరు.. కృష్ణానదిలో కలిసే వీలులేక ఎదురు ప్రవహించడంతో.. బెజవాడ మునిగిపోయింది. సింగ్ నగర్ తో మొదలైన వరద.. క్రమంగా చుట్టుపక్క ప్రాంతాలకు చేరింది. పీకల్లోతు నీటిలో మునిగిన బెజవాడ వాసులు.. ఇప్పటికీ కష్టపడుతున్నారుకరెంట్ లేక, తిండిలేక, పిల్లలకు ఇచ్చేందుకు పాలు కూడా లేక ఆకలి కేకలు పెట్టారు.

ఆహారాన్ని పంచేందుకు హెలికాప్టర్లు, డ్రోన్లతో పాటు ట్రాక్టర్లు, బోట్లను వినియోగించారు. వీలైనంత మేర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు బెజవాడ వరద బాధితులకు ఆహారాలను అందించాయి. వరదనీరు తగ్గినా.. దానివల్ల వచ్చిన బురదతో ఇప్పుడు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. అందరికీ మందులు అందజేసింది.

# పోలీసు సిబ్బంది అవగాహనపై కమిషనర్ సమీక్ష

**సిద్దిపేట** షీటీమ్ భరోసా సెంటర్ సిబ్బందికి..నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, సమీక్ష నిర్వహించారు.పిల్లల మహిళల రక్షణకు పెద్దపీట వేయాలిటస్పాట్స్ వద్ద కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయాలి. హాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలి నాయక మండపాలపై ఉదయం సాయంత్రం ప్రత్యేక నిఘా నిఘా పెట్టి ఇవిటిజింగ్ జరగకుండా చూడాలి.మహిళలను పిల్లలను కావాలని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. షీటీమ్, భరోసా, సిబ్బంది అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. షీటీమ్ ఎస్ఓపి ప్రకారం విధులు నిర్వహించాలి, మహిళలకు, ఆడపిల్లలకు షీ టీం రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయి. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని



సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేన్సర్ రోగులకు చల్లటి కబురు

**ముంబై :** దేశంలోని వేలాది మంది కేన్సర్ రోగులకు చల్లటి కబురు అందింది. కేన్సర్ రోగులు వినియోగించే ఔషధాల ఖర్చు ఇకపై తగ్గనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 54వ జీఎస్టీ మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అయితే, చాలా కాలంగా దేశవ్యాప్తంగా చర్చల్లో ఉన్న కొన్ని అంశాలను వాయిదా వేయాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. క్యాన్సర్ మందుల విషయంలో జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంది. క్యాన్సర్ మందులపై ప్రస్తుతం వసూలు చేస్తున్న జీఎస్టీని (వస్తు ఒ సేవల పన్ను) 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించింది. దీంతో కేన్సర్ మందుల రేట్లు తగ్గి రోగుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది. అంతేకాదు.. నమ్కీన్, మతపరమైన యాత్రలకు హెలికాప్టర్ సేవలు ఉపయోగించుకోవడంపైనా పన్నును తగ్గించింది. నమ్కీన్ (మిక్చర్) మీద ఇకపై 18 శాతానికి బదులు 12 శాతం పన్ను విధిస్తారు, దీనివల్ల ఆ చిరుతిండి రేట్లు కొంతమేర తగ్గుతాయి. మతపరమైన యాత్రలకు హెలికాప్టర్ .వినియోగిస్తే, ఆ బిల్లుపై వసూలు చేసే జీఎస్టీని 5 శాతానికి తగ్గిస్తూ మండలి సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఉత్తర భారతదేశంలోని కొండ ప్రాంతాల్లో ఉన్న పుణ్యక్షేత్రాలకు వెళ్లేవారిని, ముఖ్యంగా కేదార్నాథ్, బద్రీనాథ్, వైష్ణోదేవి యాత్రికులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. హెలికాప్టర్లో సీట్ల షేరింగ్ ప్రాతిపదికన వెళ్లేవారికి 5 శాతం జీఎస్టీ వర్తిస్తుంది. చార్టర్ హెలికాప్టర్ తరహాలో ప్రత్యేకంగా ఒక హెలికాప్టర్ అద్దెకు తీసుకుని వెళ్తే మాత్రం 18 శాతం జీఎస్టీ కట్టాలి.జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియం మీద జీఎస్టీని తగ్గించే అంశం వాయిదా పడింది. ఈ ఏడాది నవంబర్లో జరిగే భేటీలో దీనిపై నిర్ణయం తీసుకోవాలని మండలి నిర్ణయించింది. జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంపై పన్ను తగ్గిస్తారని దేశవ్యాప్తంగా భారీగా చర్చ నడిచింది. అయితే, పన్ను తగ్గింపు నిర్ణయాన్ని వచ్చే సమావేశం వరకు వాయిదా వేసిన కౌన్సిల్, ఈ అంశాన్ని మరింత లోతుగా పరిశీలించి రిపోర్ట్ చేసేందుకు మంత్రుల కమిటీని (ఉనీఓ) ఏర్పాటు చేసింది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి నేతృత్వంలోని ఉనీఓ ఏర్పాటైంది. ఈ కమిటీ, తన నివేదికను అక్టోబర్ నెలాఖరు నాటికి కౌన్సిల్కు సమర్పిస్తుంది. జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంపై పన్ను తగ్గించేందుకు జీఎస్టీ కౌన్సిల్లోని మెజార్టీ మెంబర్లు మొగ్గు చూపినట్లు సమాచారం. ప్రస్తుతం లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు.జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వెల్లడించారు. ఆన్లైన్ గేమింగ్, క్యాసినో, గుర్రపు పందాలపై జీఎస్టీ విధించి 6 నెలల తర్వాత ఇచ్చిన నివేదికపై చర్చించామని చెప్పారు. కేవలం ఆరు నెలల్లోనే ప్రభుత్వ ఆదాయం 412 శాతం పెరిగి రూ.6,909 కోట్లకు చేరుకుందని చెప్పారు. గతంలో ఇది రూ.1,349 కోట్లుగా ఉంది. 2023 అక్టోబరు 01 నుంచి, ఆన్లైన్ గేమింగ్పై 28% పన్ను విధించారు.ఆఉఅం గుర్తింపు ఉన్న విమాన పైలెట్ శిక్షణ సంస్థలు అందించే కోర్సులకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు.

# రాజేంద్రనగర్‌లో గంజాయి ముఠా కాల్పులు

**హైదరాబాద్ :** రాజేంద్రనగర్లో పోలీసులపై కాల్పులు కలకలం రేపాయి. ఓ గంజాయి ముఠా తమను పట్టుకునేందుకు యత్నించిన పోలీసులపైనే కాల్పులకు తెగబడ్డారు. అనంతరం పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు కూడా ఎదురు కాల్పులు జరిపారు. వెంటాడి మరీ నిందితులను పట్టుకున్నారు. 200 కిలోల గంజాయితో పాటు ఓ కారును స్వాధీనం చేసుకున్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి యావత్ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం



జగిత్యాల : చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి యావత్ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం అనిజిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత-సురేష్ అన్నారు..జగిత్యాల రూరల్ మండల మోరపెల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమే విగ్రహానికిజిల్లా పరిషత్ తోలి చైర్ పర్సన్ దావ వసంత -సురేష్స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూభూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ఎదురించి కొట్లాడిన చాకలి ఐలమ్మ ధీరత్వం మహిళలందరికీ స్ఫూర్తి దాయకం అని తెలిపారు..బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వంలో చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా ఆమే జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేశారన్నారు...ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని తెలిపారు.తెలంగాణ ధీరత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన దీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు...బఈ కార్యక్రమంలో రూరల్ మండల నాయకులు కమలాకర్ రావు,పడిగేల గంగా రెడ్డి,బోలిశెట్టి గంగారెడ్డి,తిరుపతి,ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్,రూరల్ మండల యూత్ అధ్యక్షుడు సదానందం,చలిగల్ గ్రామశాఖ అధ్యక్షులు పూదరి శ్రీనివాస్,రూరల్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాలే చందు,రజక సంఘం నాయకులు లింగన్న, బక్కన్న,గంగన్న,భూమరాజం,రజక సంఘం కులసభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# డీఎస్సీ కీలో తప్పులు

**హైదరాబాద్ :** డీఎస్సీ పరీక్షల ఆన్సర్ కీపై రగడ ఇంకా చల్లారలేదు. ఇప్పటికే పరీక్షలో పలు ప్రశ్నలు పునరావృతం కాగా, ఇటీవలే విడుదలైన ప్రాథమిక ఆన్సర్ 'కీ'లో లెక్కలేనన్ని తప్పులు దొర్లాయి. దీంతో అభ్యర్థులు ఏకంగా 28 వేలకుపైగా అభ్యంతరాలు తెలిపారు. వీటిని పరిశీలించిన తర్వాత తాజాగా పాఠశాల విద్యాశాఖ తుది ఆన్సర్ కీ విడుదల చేసింది కూడా. అయితే డీఎస్సీ ఫైనల్ 'కీ'లోనూ తప్పులు వచ్చాయంటున్నారు పలువురు డీఎస్సీ అభ్యర్థులు. కొన్ని ప్రశ్నలకు తప్పుడు సమాధానాలు ఇచ్చారని, కొన్ని ప్రశ్నలకైతే ఇచ్చిన ఆప్షన్లలో అసలు సమాధానాలే లేవని అభ్యర్థులు మండిపడుతున్నారు. సోమవారం 100 మందికి పైగా అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్కు వచ్చి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా జూలై 22, 23న జరిగిన ఎస్జీటీ ఫైనల్ 'కీ' పై అత్యధికంగా అభ్యంతరాలు వెలిబుచ్చారు. ఆ తప్పులన్నీ సవరించి, మార్కులు కలపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారుఅభ్యర్థుల అభ్యంతరాల నేపథ్యంలో డీఎస్సీ ఫలితాలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. వంద మందికి పైగా అభ్యర్థులు ఫైనల్ కీపై అభ్యంతరాలు వ్యక్తంచేయగా, వాటిని పరిశీలించి మరోసారి సబ్జెక్టు నిపుణుల కమిటీకి ఆధారాలు పంపిస్తామని పాఠశాల విద్యాశాఖలోని ఓ ఉన్నతాధికారి హామీ ఇచ్చారు. తప్పులు నిజంగానే దొర్లాయని నిపుణుల కమిటీ గుర్తిస్తే మళ్లీ రివైజ్డ్ 'కీ'ని విడుదల చేయాల్సి ఉంటుంది. ఇదంతా పూర్తైతేగానీ డీఎస్సీ ఫలితాలు వస్తాయి. అనంతరం డీఎస్సీలో వచ్చిన మారులు, టెట్ మారులను కలిపి జనరల్ ర్యాంకింగ్ లిస్టను విడుదల చేస్తారు. ఆ తర్వాత 1:3 నిష్పత్తిలో మెరిట్ లిస్టు ప్రకటించి, వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన జరుపుతారు. తుది 'కీ' లోనూ తప్పులు దొర్లితే ఈ ప్రక్రియ మరింత ఆలస్యం అవుతుంది. తెలుగు, సోషల్ స్టడీస్, ఎస్జీటీ పరీక్షల్లో ఈ తప్పులు ఎక్కువగా దొర్లాయి.తప్పుడు సమాధానాలు ఇచ్చిన ప్రశ్నలన్నింటినీ జాబితా చేసి, వాటికి సరైన సమాధానాలు ఏమిటో కూడా చేర్చి, ఆ వివరాలను డీఎస్సీ అభ్యర్థులు అధికారులకు అందించారు. వీటన్నింటికీ మార్కులు కలపాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి





**జగిత్యాల :** పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు..మంగళవారం రోజున మల్యాల మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జగిత్యాల ఆర్.డి.ఓ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారా లేదా అని విద్యార్థులతొ పాటు క్లాస్ రూమ్ లో కూర్చుని టీచర్ బోధనను అలాగే విద్యార్థులు మన్నన చేసుకునే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు.అనంతరం రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పాఠశాల ఆవరణ, చుట్టూ ప్రసారాలను పరిశీలించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పోలింగ్ సెంటర్ గా ఏర్పాటు చేయుటకు తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ మధు సుధన్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, తహసీల్దార్, ఎంపిడిఓ, విద్యాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

**కోరుట్ల** షెడ్యూల్డ్ కులాల జనాభా దామాషా ప్రకారం ఎ,బి,సి,డి వర్గీకరణ కావాలనే న్యాయ పోరాటం సుప్రీం కోర్టు తీర్పుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించినట్లు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు.బుధవారం జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద జరిగిన సమావేశంలో పేట భాస్కర్ మాట్లాడుతూ వర్గీకరణ అంటే కేవలం మాల మాదిగల పంచాయతీ కాదని 59 కులాల న్యాయబద్ధమైన పోరాటమని ఎస్సీ వర్గీకరణ వల్ల జనాభా దామాషా ప్రకారం ఎస్సీలలోని అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని ఆగష్టు 1 వ తేదీన ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయబోయే ఉద్యోగ నియామకాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని, ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ లకు అలాగే ఇవ్వబోయే నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పేట భాస్కర్ కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుంటదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మాదిగ విద్యార్థులు ,నిరుద్యోగులు ఎంతో ఆశ పెట్టుకొని వేచి చూస్తున్నారని , వారికి తగిన న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు ఉండాలని పేట భాస్కర్ స్పష్టం చేశారుఈ కార్ర్యమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దూమల గంగారాం, సురుగు శ్రీను (జగన్) జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి కిషన్,శనిగారపు రాజేష్, కథలాపూర్ మండల మాజీ అధ్యక్షులు తెడ్డు గంగారాం మండల నాయకులు పాలేపు సంజీవ్, పానుగంటి ప్రశాంత్,రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# అక్షరహాసన్‌తో తనూజ్ వీర్వాణి బ్రేకప్

## - ప్రైవేట్ ఫోటోలు లీకే కారణమని పుకార్లు

కమల్ హాసన్ కుమార్తె అక్షర హాసన్‌తో నాలుగేళ్లు డేటింగ్‌లో ఉన్న తర్వాత బాలీవుడ్ నటుడు తనూజ్ వీర్వాణి ఆమెకు బ్రేకప్ చెప్పారు. తాజాగా వీరి బ్రేకప్‌కు గల కారణాన్ని ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. గతంలో అక్షర హాసన్ ప్రైవేట్ ఫొటోలు ఆన్‌లైన్‌లో లీక్ కావడంపై స్పందించారు. బ్రేకప్ అయిన తర్వాత కూడా నేను అక్షరతో మాట్లాడుతూనే ఉన్నాను. ప్రేమలో ఉన్న వ్యక్తులు పరస్పరం ఒకరినొకరు గౌరవించు కోవాలి. ఒకరికోసం ఒకరు అండగా నిలబడాలి. మా ఇద్దరికీ ఆ విషయంలో విభేదాలు వచ్చాయి. అందుకే విడిపోయాం. ఆమె ప్రైవేటు ఫొటోలు లీక్ అయిన కారణంగా నేను బ్రేకప్ చెప్పలేదు. కానీ.. ఆ వివాదం తర్వాత మా ఇద్దరికీ దూరం పెరిగింది. అవి నా కారణంగా లీక్ అయ్యాయని ఆమె భావించింది. అందుకే అవసరం ఉన్నప్పుడు ఆమె నాకు అండగా నిలబడలేకపోయింది. ఈ విషయంలో నేను ఆమెను నిందించాలని అనుకోవడం లేదు.. ఎందుకంటే ఎవరి కారణాలు వాళ్లకు ఉంటాయని చెప్పారు. గతంలోనూ ఈ విషయంపై తనూజ్ మాట్లాడారు. 'నేను అక్షర ప్రైవేటు ఫొటోలు లీక్ చేసినట్లు ఎన్నో పత్రికల్లో రాశారు. ఈ విషయాన్ని ఆమె ఖండించలేకపోయింది. వ్యక్తిగతంగా నన్ను నమ్మినప్పటికీ బయట ప్రపంచానికి మాత్రం నా తప్పులేదని ఒక్క ప్రకటన కూడా ఇవ్వలేకపోయింది. ఆ విషయంలో ఎంతో బాధపడ్డాను.ం అక్షర ఫొటోలు లీక్ అవ్వడంపై నిజం ఎప్పటికైనా బయటకు వస్తుందని నమ్ముతున్నానని తనూజ్ వీర్వాణి వివరించారు.

# చిత్రీకరణ ముగింపులో రాజసాబ్

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న 'రాజా సాబ్' చిత్రీకరణ పరుగులు పెడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసరాల్లో ప్రభాస్, కథానాయికలు, కొద్దిమంది హాస్యనటులపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. మారుతి దర్శకత్వంలో టి.జి.విశ్వప్రసాద్ నిర్మిస్తున్న చిత్రమిది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తోపాటు మరో కథానాయిక ఇందులో నటిస్తోంది. హారర్ అంశాలతో కూడిన రొమాంటిక్ చిత్రమిది. ప్రభాస్ స్టైలిష్ అవతారంలో సందడి చేయనున్నారు. ప్రభాస్ చేతిలో చాలా సినిమాలే ఉన్నా, కొంతకాలంగా 'రాజా సాబ్' సినిమాపైనే దృష్టి కేంద్రీకరించారు. దాంతో సినిమా శరవేగంగా సాగుతోంది. వచ్చే వేసవి సందర్భంగా ఏప్రిల్ 10న ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు. ప్రభాస్ సినిమాలకు తగ్గట్టుగానే భారీ హంగులతో 'రాజాసాబ్' రూపొందుతోంది. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు.






# యాక్సిడెంట్ అయ్యింది.... కోలుకుంటున్నా

## - ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టిన నటి రష్మిక మందన్నా

సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే...నటి రష్మిక మందన్నా ఈ మధ్య ఎక్కువగా కనిపించడం లేదు. ఆమెపై ఎలాంటి వార్తలు వినిపించలేదు. ఈక్రమంలో తాజాగా రష్మిక మంధన్నానే ముందుకు వచ్చి అసలు విషయాన్ని వెల్లడించింది. గత నెల రోజులుగా నేను యాక్టివ్‌గా లేను. గత నెలలో నాకు యాక్సిడెంట్ అయ్యింది ఇప్పుడు కోలుకున్నాను అంటూ తన ఇన్స్టాలో పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం వైద్యుల సూచన మేరకు ఇంట్లోనే ఉంటున్నానని, త్వరలోనే మళ్లీ షూటింగ్స్ కు హాజరవుతానని రష్మిక తెలిపింది. అంతేకగాక జీవితం చాలా విలువైనది. జాగ్రత్తగా ఉండండి. రేపనేది ఉంటుందో లేదో తెలీదు. హ్యాపీగా జీవించండిస అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చింది. ఇప్పుడీ పోస్టు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతుంది.

ఇదిలాఉండగా అసలు ప్రమాదం ఎలా జరగింది, షూటింగ్‌లో అయిందా లేక ట్రావెలింగ్‌లో ఏమైనా అయిందా అనే విషయాన్ని చెప్పలేదు. రష్మిక స్పీడుగా కోలుకోవాలని ఆమె అభిమానులు ప్రార్ధిస్తున్నారు. ఇక రష్మిక నటించిన పుష్ప2, కుబేర సినిమాలు ఈ డిసెంబర్‌లో విడుదలవనుండగా సల్మాన్‌ఖాన్‌తో చేస్తున్న బాలీవుడ్ చిత్రం సికిందర్ వచ్చే సంవత్సరం రంజాన్‌కు రిలీజ్ కానుంది. ఇవిగాక రెయిన్ బో, ది గర్ల్‌ఫ్రెండ్ అనే రెండు తెలుగులో చిత్రాల్లో ప్రస్తుతం రష్మిక నటిస్తోంది.

## క్రిస్మస్‌కు విడుదల కానున్న

# బేబీ జాన్




నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ బీటౌన్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం బేబీ జాన్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ సినిమాను డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో విడుదల చేస్తున్నారు. ఈ మూవీలో వరుణ్ ధవన్ ఇదివరకెన్నడూ చూడనటువంటి అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నాడంటున్నారు నిర్మాత జ్యోతి దేశ్‌పాండే. వరుణ్ ధవన్ స్టన్నింగ్ పర్‌ఫార్మెన్స్ ఇచ్చాడని.. బేబీ జాన్ ప్రతీ ఒక్కరీ మనసు దోచేస్తున్నారు. అంతేకాదు ఈ సినిమాకు ఫ్రాంఛైజీగా కూడా మారొచ్చన్నారు. ఇది సీక్వెల్ కాదని.. పాత్ర ఆధారంగా సాగే ఫ్రాంఛైజీ అని చెప్పుకొచ్చారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలపై క్లారిటీ రావడానికి మరికొన్ని నెలలు పడుతుందని చెప్పారు. ఇప్పుడీ మాటలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో కీర్తిసురేశ్ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఇందులో సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు.

## యూత్, ఫ్యామిలీకి నచ్చే సినిమా

# "భళారే సిత్రం"




శివరాఖి హీరోగా నటిస్తున్న సినిమా 'భళారే సిత్రం' లో మౌనిక, దివ్య ఇద్దరు హీరోయిన్ లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని జె.జె కలర్స్ అండ్ శివాని ఆర్ట్స్ ప్రభాకర్ సమర్పణలో తుమ్మ లక్ష్మారెడ్డి, కందుల జగదీశ్వర్, శ్రీ శ్రీనివాస్ యాదవ్ నిర్మిస్తున్నారు. లక్ష్మారెడ్డి



తుమ్మ దర్శకత్వం వహిస్తున్నారు. సెప్టెంబర్ లో 'భళారే సిత్రం' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా యాక్టర్ శివరాఖి మాట్లాడుతూ 'గతంలో తాను నటించిన దాస్ గ్యాంగ్ ను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమాలో ఫస్ట్ మూవీగా కన్నా డిఫరెంట్ రోల్ చేస్తున్నానని, ఈ నెలలో రిలీజ్ అయ్యే 'భళారే సిత్రం' అందరికీ కనెక్ట్ అయ్యే మూవీ ఇది. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

## ఉపఎన్నికలు వస్తే వరికి లాభం.? ఎవరికి నష్టం.?

ఆదేశాలు జారీ చేసినా అప్పీల్ పిటీషన్లు ఉండనే ఉంటాయి. అందుకే ఎమ్మెల్యేలపై అనర్హతా అనేది బీఆర్ఎస్ చేస్తున్నంత సులువుగా అయ్యేది కాదని కానీ కాంగ్రెస్ అనుకుంటే మాత్రం వచ్చేస్తాయని చెబుతున్నారు. ఉపఎన్నికలు రావాలని కాంగ్రెస్ అనుకుంటే అనర్హతా పిటిషన్లు ఆమోదించడం కన్నా, వారితో రాజీనామాలు చేయిస్తుంది. అప్పుడు ఉపఎన్నికలు వస్తాయి. అలా కాకుండా అనర్హతా వేటు వేసే అవకాశాలు ఒక్క శాతం కూడా ఉండవని అంచనా వేస్తున్నారు.
ఈ విషయం తెలుసు కాబట్టే బీఆర్ఎస్ పార్టీ మారకండా ఉన్న తమ ఎమ్మెల్యేలకు మరింత భయం ఉండేలా ఉపఎన్నికల గురించి ప్రకటనలు చేస్తున్నారన్న అభిప్రాయం రాజకీయాల్లో వ్యక్తమవుతోంది. రాజకీయాల్లో పండిపోయిన కేసీఆర్ లాంటి నేతలకు ముఖ్యంగా ఉపఎన్నికల రాజకీయాల్లో మాస్టర్స్ చేసిన కేసీఆర్‌కు ఇప్పుడు పరిస్థితి అనుకూలంగా ఉందో తెలియదా అని బీఆర్ఎస్ క్యాడర్ కూడా సర్ది చెప్పుకుంటున్నారు.

## మళ్లీ మండుతున్న మణిపూర్

బలగాలు కూడా వారిపై టియర్ గ్యాస్‌ను విడుదల చేశాయి. దీంతో ఆ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ ఘటనతో అలర్ట్ అయిన ప్రభుత్వం మణిపూర్‌లోని కొన్ని జిల్లాల్లో కర్ఫ్యూ విధించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ప్రజలు ఇళ్లలోనే ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.
ఇక గత కొన్ని రోజులుగా జరుగుతున్న నిరసనలు, అల్లర్ల కారణంగా 10 రోజుల వ్యవధిలోనే 11 మంది మృతి చెందడం అక్కడి పరిస్థితిని తెలియజేస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 5రోజుల పాటు ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మణిపూర్ హోంశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబర్ 15వ తేదీ వరకు రాష్ట్రంలో ఇంటర్నెట్ సర్వీసులపై ఆంక్షలు విధించినట్లు ప్రకటించింది. ప్రజలను రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు, హేట్ స్పీచ్‌లు షేర్ చేయకుండా ఉండేందుకే ఇంటర్నెట్ నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు అల్లర్ల నేపథ్యంలో మణిపూర్‌లో సెప్టెంబర్ 11, 12వ తేదీల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఒకవేళ నిరసనలు ఆగకపోతే సెలవులను మరికొన్ని రోజులు పొడిగించే అవకాశాలు ఉన్నాయి. మణిపూర్‌లో కొండ ప్రాంతాల్లో నివసించే కుకీలు మైదాన ప్రాంతాల్లో నివసించే మెయితీలకు మధ్య తలెత్తిన వివాదంతో ఆ రాష్ట్రం గత ఏడాది కాలంగా రగిలిపోతోంది. ఇప్పటివరకు 220 మంది ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయారు. గతేడాది మే నెలలో ప్రారంభమైన ఈ ఘర్షణలు, దాడులు ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. సీఎం బీరెన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మెయితీల పక్షం వహిస్తూ కుకీల అణచివేతకు పాల్పడుతోందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

## వారిపై కఠినచర్యలు తీసుకుంటాం

పర్యవేక్షించామని తెలిపారు. గత ఐదేళ్లుగా బుడమేరు ఆక్రమణలకు గురైందని దాదాపు 6 లక్షల మంది జీవితాలు అస్తవ్యస్తమయ్యాయని అన్నారు. గత ప్రభుత్వ దుర్మార్గమైన పాలన వల్లే ఈ పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.విజయవాడ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడటానికి ప్రయత్నించిన వారిని ఎవ్వరినీ తాను వదిలిపెట్టనని, వారికి నిద్రపట్టనివ్వనని సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీ నాయకులను హెచ్చరించారు. కృష్ణా నదిలో 11.20 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నప్పుడు వైసీపీ రంగులు ఉన్న మూడు పెద్దపెద్ద బోట్లు విదిలేశారని, ఆ బోట్లు కౌంటర్ ల వెయిట్ లను కాకుండా కాలమ్ ను ఢీకొట్టి ఉంటే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని సీఎం చంద్రబాబు అన్నారు. కృష్ణా నదిలో వదిలిన బోట్లకు వైసీపీ రంగులు ఎందుకు ఉన్నాయో మాకు మాత్రం అర్థం కావడంలేదని, అయితే ఆ బోట్లను కృష్ణా నదిలిలో వదిలిపెట్టిన వాళ్లను మాత్రం మేము వదిలిపెట్టే ప్రసక్తేలేదని సీఎం చంద్రబాబు నాయుడు ఆ బోట్లను వదిలిన వారికి వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు ఆ ప్రాంతంలోని ప్రజలకు అందుతున్నాయా, లేదా ? అని సీఎం చంద్రబాబు నాయుడు ఆ ప్రాంతంలోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తుల ముసుగులు త్వరలోనే తొలగిస్తామని, అందులో ఎలాంటి అనుమానం లేదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నేర సామ్రాజ్యాన్ని విస్తరించడానికి దానికి రాజకీయ ముసుగు తొడిగితే చూస్తూ ఊరుకోమని, ఆ నేరస్తుల రాజకీయ ముసుగులు మొత్తం తొలగిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. వరద బాధితులను ఆదుకోవడానికి అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నామని, వారికి వంద శాతం న్యాయం చేస్తామని తాను హామీ ఇస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. కృష్ణా నదిలో ఏ ఉద్దేశంతో పెద్ద పెద్ద పడవలు వదిలేశారు అనే విషయంపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని, ఈ కుట్రలో భాగం ఉన్న వారిని ఎవరినీ వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీ నాయకులను హెచ్చరించారు. రాజకీయంగా కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కోలేక ఇలాంటి బురద రాజకీయాలు చేస్తున్న వారికి సరైన బుద్ధి చెప్పాలని సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు మనవి చేశారు. కృష్ణా నదిలో బోట్ల వదిలిన కుట్రకోణం కేసులో ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పడవలను నదిలో వదిలినట్లు నేను మాత్రం వాళ్లను వదలనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు.

## రాష్ట్రాల వాటా 50 శాతానికి పెంచండి

అభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు బలైమన పునాదులు ఉన్నా ఆర్థికంగా సవాళ్లను ఎదుర్కొంటుందని చెప్పారు. భారీ రుణ భారం తెలంగాణపై ఉందని అది తెలంగాణకు ఒక పెద్ద సవాల్‌గా మారిందని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణ అప్పు 6లక్షల 85వేల కోట్లకు చేరిందన్నారు.రాష్ట్ర ఆదాయంలో సగభాగం తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేందుకే సరిపోతుందని అన్నారు రేవంత్‌రెడ్డి. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు తమ రాష్ట్రానికి కేంద్రం మద్దతు అవసరమని అన్నారు. రుణాల రీస్ట్రక్చర్‌కు అవకాశం ఇవ్వాలన్నారు రేవంత్‌రెడ్డి. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేసేందుకు కేంద్రం నుంచి సహకారం కోరుతున్నామన్నారు. ఆర్థిక సంఘం సిఫార్సులు ఆ దిశగా ఉండాలన్నారు సీఎం రేవంత్‌రెడ్డి

### కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా పెంచండి

కేంద్రానికి వచ్చే పన్నుల్లో రాష్ట్రాలకు రావాల్సిన వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు సీఎం రేవంత్‌రెడ్డి. గత పదేళ్లలో ప్రాజెక్టుల కోసం భారీగా అప్పులు చేశామరని ఆదాయంలో అధికంగా రుణాల చెల్లింపులకే సరిపోతుందని చెప్పారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించాల్సి ఉందని లేదంటే రాష్ట్ర పురోగతిపై పెను ప్రభావం పడుతుందన్నారు. రుణ సమస్యను పరిష్కరించుకునేందుకు తగిన సాయం, మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్ర పన్నుల వాటాను 50 శాతానికి పెంచాలన్న తమ డిమాండ్ నెరవేరిస్తే దేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలన్న ప్రధాని మోడీ లక్ష్యానికి తాము సహకరిస్తామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్నారు. దీని కోసం తెలంగాణ రాష్ట్రానికి తగిన ఆర్థిక సాయం చేయాలని కోరారు.

### కేంద్రం పథకాలపై ఏమన్నారంటే

కేంద్రం ఇచ్చే పథకాలను వినియోగించుకోవాలంటే కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. దీని వల్ల కేంద్ర పథకాలను వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. రాష్ట్రలు తమ అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వినియోగించుకునేలా స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరారు. అంతేకాదు రాష్ట్రానికి భారంగా మారిన రుణాల రీ-స్ట్రక్చరింగ్ చేయాలని కోరారు. రుణాల రీస్ట్రక్చరింగ్ చేసుకునే అవకాశం కల్పించలేకపోతే అదనపు ఆర్థిక సాయమైనా చేయాలని కోరారు.

### 16వ ఆర్థిక సంఘం సమావేశం గురించి

తెలంగాణలో స్థానిక సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో 16వ ఆర్థిక సంఘం ప్రజాభవన్‌లో సమావేశం అయ్యింది. డాక్టర్ అరవింద్ పనగారియా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు, సభ్యులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మోదీపై నాకేం ద్వేషం లేదు

**- టెక్సాస్ యూనివర్సిటీ విద్యార్థులు, ఎన్ఆర్ఐలతో రాహుల్ భేటీ**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత ప్రధాని నరేంద్ర మోదీ అంటే తనకేమీ ద్వేషం లేదని కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆయన ఆలోచనా విధానాన్ని విభేదిస్తాను తప్ప ఆయనను ద్వేషించడంలేదని వివరణ ఇచ్చారు. ఈమేరకు అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ ఆలోచనలు వేరు, తన ఆలోచనా విధానం వేరని రాహుల్ చెప్పారు. వాస్తవానికి కొన్ని విషయాల్లో ఆయన పట్ల తనకు సానుభూతి ఉందని అన్నారు. వినడానికి ఇది మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు కానీ నిజం ఇదేనని, తనకు మోదీ అంటే ద్వేషం లేదని విద్యార్థులతో చెప్పారు. మోదీ వర్సెస్ రాహుల్ అంటూ పోల్చడం వంటి వాటితో ఎలాంటి ఉపయోగం ఉండదనేది తన అభిప్రాయమని రాహుల్ గాంధీ చెప్పారు. కాగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మూడు రోజుల పర్యటన కోసం అమెరికాకు వెళ్లారు. ఇందులో భాగంగా ఆదివారం డల్లాస్ లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ లో విద్యార్థులు, స్థానిక భారత సంతతి అమెరికన్లతో సమావేశమయ్యారు.

## లక్షలాది మంది జలసమాధి అయ్యేలా జగన్ కుట్ర

అమరావతి (ప్రశ్న న్యూస్) విజయవాడ వరదలు ఏపీలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటలయుద్ధానికి కారణమవుతున్నాయి. మీరంటే మీరు కారణమంటూ రెండు పార్టీల నేతలూ ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. ఇక విజయవాడ వరద ముంపునకు ప్రభుత్వమే కారణమంటూ వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. ఇదే క్రమంలోనే ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యంగా నారా లోకేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. లక్షల మంది జనాన్ని చంపాలని వైఎస్ జగన్ కుట్రలు చేశారని అదిప్పుడు బట్టబయలైందంటూ నారా లోకేష్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. “అధికారం అండగా జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి 50 మందిని చంపేసి, 5 ఊర్లు నామరూపాలు లేకుండా చేశారు. ఇదే ప్లాన్ ప్రకారం ఇనుప పడవలతో ప్రకాశం బ్యారేజి ఢీకొట్టి కూల్చేయాలని విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాలు నామ రూపాలు లేకుండా చేసి, లక్షలాది మంది ప్రజలు జల సమాధి అయ్యేలా జగన్ పన్నిన కుట్ర బట్టబయలైంది. ప్రకాశం బ్యారేజీని పడవలతో కూల్చేయాలనే కుట్ర ప్లాన్ చేసింది జగన్ అయితే, ప్లాన్ అమలు చేసింది వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం, వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్. తమ కుట్రలు బయటపడకుండా వరద ముంపునకు ప్రభుత్వమే కారణమంటూ విషప్రచారం చేస్తుంది జగన్ ముఠా.” అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. మరోవైపు ఇటీవల భారీ వర్షాలు. వరదలు విజయవాడను ముంచెత్తాయి. ఇదే క్రమంలోనే కృష్ణానదిలో వరద ప్రవాహం పెరిగి ప్రకాశం బ్యారేజీకి భారీగా వరదనీరు వచ్చి చేరింది. అయితే వరదనీటితో పాటుగా పడవలు వచ్చి బ్యారేజీ గేట్ల వద్ద ఢీకొన్నాయి. దీంతో రెండు గేట్లు దెబ్బతిన్నాయి. అయితే ఈ బోట్లు వైసీపీ వారివేనని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. మరోవైపు బ్యారేజీ వద్ద బోట్లను తొలగించే పనులను ప్రారంభించారు. రెండు భారీ క్రేన్ల సాయంతో జలవనరులశాఖ ఇంజినీర్లు వీటిని తొలగిస్తున్నారు. బ్యారేజీలోని 67, 68, 69 గేట్ల వద్ద ఉన్న నాలుగు పడవలను ఈ క్రేన్ల సాయంతో తొలగించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. 68, 69 గేట్లను మూసివేసి పనులు కొనసాగిస్తున్నారు. ప్రకాశం బ్యారేజీని కూల్చడం ద్వారా లక్షలాది మందిని రిస్కులో పెట్టాలనుకున్నారని ఇది దేశ ద్రోహమేనని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. బ్యారేజీలోకి బోట్లు కొట్టుకొచ్చిన ఘటనలో భారీ కుట్ర ఉందని వైసీపీకి చెందిన వారు బ్యారేజీని డ్యామేజీ చేసే ఉద్దేశంతో వాటిని నదిలో వదిలిపెట్టారని అన్నారు. అన్ని బోట్లు కలిపి ఒకేసారి బ్యారేజీని తాకేలా చూశారన్నారు.

## కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు

తెలిసిందే. చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే దివంగత ప్రధాని ఇందిరా గాంధీ భూసంస్కరణలు తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. పేదవాడి ఆత్మగౌరవం సొంత భూమి, సొంత జాగా అని భావించి.. అందుకే ఇందిరాగాంధీ పేదలకు లక్షల ఎకరాల భూమి పంచిపెట్టారని పేర్కొన్నారు. కానీ ఇప్పటి ప్రభుత్వాలు దారుణంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణలో పదేళ్లపాటు పాలన సాగించిన బీఆర్ఎస్ నేతలు ధరణి ముసుగులో పేదల భూములను గుంజుకునే కుట్ర జరిగిందని ఆరోపించారు. కనుక పేదల భూములను కాపాడేందుకే చాకలి ఐలమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

## హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్

పొద్దున మొదలుపెడితే ఆ తర్వాత రోజు కూడా నిమజ్జనం చేసే విగ్రహాలు ఇంకా మిగిలే ఉంటాయంటే ఎన్ని గణనాథులు హుస్సేన్ సాగర్ ఒడిలో చేర్చేందుకు వస్తాయో అర్థం చేసుకోవచ్చు. అలాంటిది హుస్సేన్ సాగర్‌లో గణనాథుల నిమజ్జనానికి అనుమతి లేదంటూ మంగళవారం పొద్దున ట్యాంక్ బండ్ చుట్టూ రెయిలింగులకు పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరికల ఫ్లెక్సీలు కట్టారు. కట్ చేస్తే జీహెచ్ఎంసీ, హైదరాబాద్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు ట్విస్ట్ ఇచ్చింది. హుస్సేన్ సాగర్‌లో గణేషుల నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా హుస్సేన్ సాగర్‌లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు హైకోర్టు అనుమతించింది. కోర్టు ధిక్కరణపై పిటిషనర్ ఎలాంటి ఆధారాలు చూపించలేకపోవడంతో పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు తిరస్కరించింది. గతంలో ఇచ్చిన ఆదేశాలు పాటించాలని ధర్మాసనం సూచించింది. నిమజ్జనం సమయంలో వచ్చి ధిక్కరణ పిటిషన్ వేయటం సరికాదని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతో సెప్టెంబర్ 10వ తేదీ నుంచి 17 వరకు గణేషుల నిమజ్జనాలు కొనసాగనున్నాయి. ఇక చివరి రోజైన సెప్టెంబర్ 17న ఖైరతాబాద్ బడా గణేషుడు భారీ శోభాయాత్రతో హుస్సేన్ సాగర్ ఒడికి చేరనున్నాడు. ఇదిలా ఉంటే హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసే కంటే ముందు ట్యాంక్‌బండ్ మార్గంలో భారీగా రెయిలింగులు ఏర్పాటు చేయటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా హుస్సేన్ సాగర్‌లో గణేషులను నిమజ్జనం చేసేందుకు ఎలాంటి అనుమతి లేదని ఫ్లెక్సీలు కూడా పెట్టారు. హైకోర్టు ఆదేశాల మేరకు హుస్సేన్ సాగర్‌లో గణపతుల నిమజ్జనానికి అనుమతి లేదంటూ జీహెచ్ఎంసీ, హైదరాబాద్ పోలీసుల పేరిట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం గమనార్హం. ఆ ఫ్లెక్సీలకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమయంలోనే అటు హైకోర్టు సంచలన తీర్పు వెలువరించటంతో గణేష్ ఉత్సవాల నిర్వహకులు, నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గోదావరి ఉగ్రరూపం

హెచ్చరికను జారీ చేశారు. ఈ ప్రభావంతో ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్దకు భారీ స్థాయిలోనే వరద ఒరవడి కొనసాగుతోంది దీంతో కాటన్ బ్యారేజ్ వద్దకు నీటిమట్టం 12.10 అడుగులకు చేరగా దిగువకు సముద్రంలోకి 10,28,649 క్యూసెక్కుల వరదనీటిని వదులుతున్నారు జలవనరుల శాఖ అధికారులు ధవళేశ్వరం వద్దకు వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఒకటో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దీంతో తూర్పుగోదావరి, అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లా కలెక్టర్లు అప్రమత్తమై లంక గ్రామాల్లో పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారు.

### అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో హై అలెర్ట్..

ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్దకు భారీస్థాయిలో వరద ఉధృతి పెరుగుతుండగా ఇప్పటికే ఒకటో ప్రమాద హెచ్చరిక జారీచేశారు అధికారులు దిగువకు 10,28,640 క్యూసెక్కుల వరదనీటిని దిగువకు వదులుతుండడంతో అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలో ప్రవహించే గౌతమి, వశిష్టా, వైనతేయ, వృద్ధగౌతమి నదీపాయలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఈక్రమంలోనే జిల్లాలోని డివిజన్ స్థాయిలో కంట్రోల్‌రూమ్‌లను జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్‌లోనూ కంట్రోల్ రూమ్ కొనసాగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవ్వరైనా కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ %-% 08856-293104, అమలాపురం ఆర్డీవో కార్యాలయం 8008803201, కొత్తపేట ఆర్డీవో కార్యాలయం 08855-144299, రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం 08857-245166 నెంబర్లు అందుబాటులో ఉంటాయని వెల్లడిరచారు.

### కాకినాడ జిల్లాలో ఏలేరు కాలువ పొంది వరద ముప్పు..

కాకినాడ జిల్లాలో ఏలేరు కాలువకు భారీ స్థాయిలో వరద ఉప్పొంగడంతో పెద్దాపురం, జగ్గంపేట, పిఠాపురం నియోజకవర్గాల్లో పలు ప్రాంతాలో వరద ముంపుకు గురయ్యాయి ఈ వరద ఉధృతికి జగ్గంపేట మండలం కిర్లంపూడిలో పలు గ్రామాలు నీటమునిగాయి. ఈ ప్రాంతంలో పంట పొలాలు ముంపుకు గురవ్వడంతో పంటనష్టం వాటిల్లింది ఏలేరు జలాశయం నుంచి దిగువకు నీటిని వదలడంతో ఈప్రభావం పిఠాపురం నియోజకవర్గ పరిధిపై పడి పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాల్లో పంట పొలాలు నీట మునిగాయి ఈక్రమంలోనే కాకినాడ%-%కత్తిపూటి జాతీయ రహదారిపై వరద నీరు ప్రవహిస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇక పెద్దాపురం నియోజకవర్గంలోనూ వరద ఉధృతి వల్ల పలు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి.

కాంద్రకోటకు వెళ్లే రోడ్డు మార్గం మొత్తం జలదిగ్భధంలో చిక్కుకుంది. ఇదే నియోజకవర్గంలోని రాగంపేట, వడ్లమూరు ప్రాంతాల్లో ఏలేరు కాలువ ఉప్పొంగడంతో సమీప ప్రాంతాలన్నీ జలదిగ్భంధంలో చిక్కుకున్నాయి.

ఇదిలా ఉంటే ఇదే జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రాజులపాలెం వద్ద ఏలేరు కాలువకు గండి పడిన ప్రభావంతో ఇప్పటికే పలు ప్రాంతాలు ముంపుకు గురవ్వగా అధికారులు అప్రమత్తమై గండి పూడ్చించారు అయితే ఈప్రభావంతో దాదాపు 3,500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు.

### ఏలేశ్వరం రిజర్వాయరుకు వరద తగ్గుముఖం

ఏలేరు రిజర్వాయరుకు 45 వేల క్యూసెక్కుల వరద నీరు చేరడంతో దిగువకు 27వేల క్యూసెక్కుల వరదనీటిని వదిలారు అయితే సోమవారం రాత్రి నుంచి ఇన్‌ఫ్లో తగ్గి మంగళవారం సాయంత్రం నాటికి 24,300 క్యూసెక్కుల స్థాయి తగ్గడంతో దీంతో దిగువకు 2,500 క్యూసెక్కుల వరద తగ్గించి వదులుతన్నట్లు ఎస్ఈ(ధవళేశ్వరం) జి.శ్రీనివాసరావు తెలిపారు. రేపటికి ఈ వరద ఉధృతి మరింత తగ్గే పరిస్థితి ఉందన్నారు. అయితే ఇప్పటికే పిఠాపురం నియోజకవర్గంలో పలు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి.

## తెలంగాణలో మరో 4 మెడికల్ కాలేజీలకు గ్రీన్ సిగ్నల్

అందుబాటులోకి రానున్నాయి.

**- తెలంగాణలో 4090కి పెరిగిన మెడికల్ సీట్లు**

ఈ ఏడాది ఇప్పటికే గద్వాల్, నారాయణపేట్, ములుగు, నర్సంపేట్ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతి రావడం తెలిసిందే. కేంద్రం తాజా నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 8 కాలేజీల్లో కలిపి 400 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. కొత్త సీట్లతో కలుసుకుని తెలంగాణలో ప్రభుత్వ కాలేజీల్లోని మొత్తం సీట్ల సంఖ్య 4090 కానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది మొత్తం 8 కాలేజీలకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసింది. జూన్‌లో ఈ కాలేజీల పరిశీలనకు వచ్చిన నేషనల్ మెడికల్ కమిషన్ అధికారులు, ఇక్కడ అవసరమైన సౌకర్యాలు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. టీచింగ్ స్టాఫ్, సౌకర్యాలు లేకుండా తాము అనుమతులు ఇవ్వలేమని ఎన్ఎంసీ స్పష్టం చేసింది. సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. కొత్త కాలేజీల మంజూరు కోసం చేయాల్సిన ఏర్పాట్లకు అవసరమైన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించింది.

### ఫస్ట్ అప్పీల్‌తో 4 కాలేజీలకు అనుమతి

గతంలో నేషనల్ మెడికల్ కమిషన్ చూపించి లోపాలను సవరించిన తెలంగాణ ప్రభుత్వం ఫస్ట్ అప్పీల్‌కు వెళ్లింది. ఆ అప్పీల్ కారణంగా గద్వాల్, నారాయణపేట్, ములుగు, నర్సంపేట్ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ పర్మిషన్ ఇచ్చింది. మిగిలిన 4 కాలేజీలకు పర్మిషన్ మాత్రం రాలేదు. దాంతో మిగతా 4 కాలేజీలకు అనుమతులపై తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఎప్పటికప్పుడూ మానిటర్ చేశారు. మహేశ్వరం, కుత్బుల్లాపూర్, యాదాద్రి, మెదక్ మెడికల్ కాలేజీలకు స్టాఫ్‌ను నియమించారు. ఇటీవల జరిగిన జనరల్ ట్రాన్స్‌ఫర్లలో తొలుత ఆ నాలుగు మెడికల్ కాలేజీల్లోని ఖాళీలను నింపి, ఆ తర్వాతే మిగిలిన కాలేజీల్లోకి సిబ్బందిని బదిలీ చేసింది ప్రభుత్వం. ప్రొఫెసర్ల కొరతను అధిగమించేందుకు అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు ఇచ్చారు. మెడికల్ కాలేజీతో పాటు అక్కడి హాస్పిటల్‌లో ఉండాల్సిన లాబోరేటరీ, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఇలా ఎన్ఎంసీ లేవనెత్తిన అన్ని లోపాలను సవరించి కేంద్ర ఆరోగ్యశాఖకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు సెకండ్ అప్పీల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశాలతో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, ఇతర ఆఫీసర్లు, డాక్టర్ల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఆరోగ్యశాఖ, ఎన్ఎంసీ అధికారులను కలిశారు. కాలేజీల ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ఇంకేమైనా అవసరం ఉంటే అవి కూడా సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలోనే మొత్తం అన్ని కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ణయించింది. లెటర్ ఆఫ్ పర్మిషన్ జారీచేయాలని ఎన్ఎంసీని ఆదేశించింది.

### తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్లు

## సమస్యలు పరిష్కరించాలి

**- మధ్యాహ్న భోజన కార్మికులు - జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా**

**జగిత్యాల** తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్లు సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు..మంగళవారంటోకెన్ సమ్మెలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బతుకమ్మ ఆడుకుంటూ నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత ఎన్నేళ్ల నుంచి నిరసన, ధర్నాలు, దీక్షలు చేపట్టినప్పటికీ గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం కూడా అలానే వ్యవహరిస్తుందని అన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన మధ్యాహ్న భోజన కార్మికులకురూపాయలు 10 వేలు వేతనము చెల్లించే విధంగా జీవో తీసి వెంటనే కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. కోడిగ్రుడ్లు ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రస్తుతం ఇస్తున్న మెనూ చార్జీలు సరిపోవడం లేదని మోను చార్జీలు రూ. 25 లకు పెంచాలని అదేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాస్, వంట సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చేయాలని కోరారు. వంట, కోడిగ్రుడ్లు, రాగి జావ, అల్పాహారము 5 నెలల నుండి పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సిఐటియు నాయకులు సుతారి రాములు, ఎండి ముక్రం, హనుమంతు, వెన్న మహేష్, దేవదాస్, కిరణ్ కుమార్,సరస్వతి శారద, లక్ష్మి, జమున, పాల్గొన్నారు

## రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

**కమాన్ పూర్** పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామ కూడలి వద్ద చెడిపోయిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.
పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామం ప్రధాన కూడలి వద్ద గత సంవత్సర కాలంగా రోడ్డు పాడైపోయి పెద్ద గుంత ఏర్పడింది. జయారం కంకర క్రషర్ల నుండి అధికంగా లోడ్ వేసుకొని వస్తున్న లారీల కారణంగా రోడ్డు పాడైపోయి ఎన్ని గుంతలు అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. పాడైపోయిన రోడ్డు వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులకు కనువిప్పు కలవడం లేదు . ఇట్టి విషయంపై అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును మరమ్మతి చేయించాలని స్థానికులు కోరుకొంటున్నారు.

## కమాన్ పూర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రామ్ మత్సకార సొసైటీ అధ్యక్షులు గడప కృష్ణమూర్తి కార్యక్రమాన్ని ఉద్దేశించి చాకలి ఐలమ్మ చేసిన సేవలు కొనియాడినరు సందర్భంగా భూమి కొరకు భుక్తి కొరకు రజాకార్లపై వీరనారి చాకలి ఐలమ్మ చేసిన సేవలు మరువలేని గాని ఈ సందర్భంగా అన్నారు సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి ఇనగంటి భాస్కరరావు రజక సంఘం సీనియర్ నాయకులు జంగపల్లి కనకయ్య బిజెపి మండల అధ్యక్షుడు జంగాపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు తోట రాజ్ కుమార్ అజయ్ దాసరి గట్టయ్య మెడగొని విజయ్ చాట్ల గట్టయ్య జంగాపల్లి అజయ్ సింగల్ విండో చైర్మన్ భాస్కరరావు చింతపండు మధు మాజీ వార్డ్ సభ్యులు జంగపల్లి లక్ష్మణ్ ఇనగంటి పాపారావు బిసి ఉపాధ్యక్షుడు తోట రాజ్ కుమార్ జంగపల్లి చిన్న శ్రీనివాస్ మల్లారం అరుణ్ కుమార్ జంగపల్లి సది జంగపల్లి రవి తాటికొండ రవి గుంజపడుగు సంతోష్ జంగాపల్లి తిరుపతి జంగాపల్లి అభి రేకుట్ల వెంకటేశు వివిధ కుల సంఘ నాయకులు వివిధ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ



**పెద్దపల్లి ప్రతినిధి** తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుస్తుందని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలుగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ప్రజలు గురవుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, బి.సి., కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రిపోర్టర్లకు తెలంగాణ భూములా.?

**- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ**



**- సీనియర్ జర్నలిస్టు టీజెఎస్ఎస్ అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వర రావు**
**- తెలంగాణ జర్నలిస్టులను దూరం చేసుకోకండి, కాపాడుకోండి**

**"తెలంగాణ ఉద్యమానికి చైతన్య గీతికలు జర్నలిస్టులు. మలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన వారిలో ముందు వరుసలో నిలిచిన వాళ్లే జర్నలిస్టులు. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ ఉద్యమం సజీవంగా వుండడానికి ప్రధాన పాత్ర జర్నలిస్టులే. ( రాజకీయ నాయకులు ఏ ఒక్కరూ ముందుకు రాని రోజులలోనే కవులు, కళాకారులు, మేధావుల సభలు, సమావేశాలను అక్షర రూపంలో సజీవం చేసిన వాళ్లు జర్నలిస్టులు. కానీ జర్నలిస్టులెప్పుడూ కూరలో కరివేపాలే అవుతున్నారు. ఇప్పుడు అదే జరిగింది. ఎప్పుడూ అదే జరుగుతోంది. తెలంగాణ జర్నలిస్టులకు అడుగడుగునా అన్యాయం జరుగుతూనే వుంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ జర్నలిస్టులు పడిన కష్టం, నష్టం దిగమింగుకున్నారు"**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆనాడు ఆకలి కేకలు తెలంగాణ జర్నలిస్టులకు %ొ%పెద్ద పీటలు ఆంద్రా జర్నలిస్టులకు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఇండ్ల స్థలాలు ఆంద్రా జర్నలిస్టులకే దక్కాయి. ఇక్కడ విచిత్రమేమిటంటే గతంలో జూబ్లీహిల్స్‌లో జర్నలిస్టు కాలనీలో స్థలాలు పొందిన వాళ్లలో కొందరు మళ్ళీ ఇప్పుడు స్థలాలు పొందారు. అంతే కాకుండా ఇక్కడ స్థలాలు పొందిన అనేక మంది జర్నలిస్టులు ఏపిలో కూడా స్థలాలు తీసుకున్నారు.

ఇక తెలంగాణ వస్తే ఉద్యమకాలానికి చెందిన జర్నలిస్టులకు దక్కిందేమీ లేదు. కనీసం గుర్తింపు కూడా దక్కలేదు. తెలంగాణ వచ్చినా అన్ని వర్గాల అభ్యున్నతి జరిగే వరకు ఉద్యమం సజీవంగానే వుంటుందని అనేక సందర్భాలలో కేసిఆర్ అన్నారు. కాలం కలిసొచ్చి ఆయనే తొలి ముఖ్యమంత్రి అయ్యారు. తెలంగాణలో రాసే కలాలలను కాలరాసే పని చేశారు. గొంతెత్తిన జర్నలిస్టులను జైలు పాలు చేశారు. ఆ సమయంలో కూడా ఎలుగెత్తి చాటిన నా లాంటి జర్నలిస్టులున్నారు. కేసిఆర్ ఎన్ని సార్లు జైలు పాలు చేసినా, ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేసినా భవిష్యత్తు తెలంగాణ కోసం జీవితమే త్యాగం చేశాము. జీవితంలో అతి ముఖ్యమైన యవ్వన జీవితాన్ని కూడా కొవ్వొత్తిలా తెలంగాణ ఆకాంక్షల కోసం కాల్చుకున్నాము.

ఇప్పుడు తెలంగాణలో ఏపి జర్నలిస్టులకు స్థలాలు పంచుతుంటే మూగనోము పట్టలేము. గుంటూరులో గుంట జాగ అడిగామా? అయ్యోనివా అవ్వోనివా అని కొట్లాడాము ఇప్పుడు ఎవరి భూములు ఎవరిస్తున్నారు. తెలంగాణ భూములను ఆంద్రా జర్నలిస్టులకు అప్పగిస్తుంటే గుడ్లప్పగించి చూడమంటారా? ఇప్పటికీ తెలంగాణలో వున్న మీడియా సంస్థలన్నీ ఏపి వాళ్ల చేతుల్లోనే వున్నాయి. వాళ్లు ఇంకా వెయ్యి సంవత్సరాలైనా, తరతరాల సంతతి కూడా జై తెలంగాణ అనరు. తెలంగాణలో ఏ పార్టీ అధికారంలో వుంటే వాళ్లకే భజన చేస్తారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో వున్న తొమ్మిదిన్నరేళ్లలో ఏ ఒక్క పత్రికైనా, ఛానలైనా సపోర్ట్ చేసిందా? ఆనాడు కాంగ్రెస్ పార్టీకి గొంతుకలుగా, కలాలుగా మారి సిరా చుక్కలు విదిల్చింది మళ్ళీ తెలంగాణ జర్నలిస్టులే.

ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆత్మ గౌరవం వున్న, ఆత్మాభిమానం వున్న తెలంగాణ జర్నలిస్టులే. తెలంగాణ వచ్చినా సీమాంధ్ర యాజమాన్యాల ఆదేశాల వార్తలను వడ్డించలేకనే స్వతంత్ర జర్నలిస్టులుగా మారి, కేసిఆర్ ప్రభుత్వం మీద తిరుగులేని పోరాటం చేశాము. సరిగ్గా ఏడాది క్రితం వరకు కూడా సహకరించని మీడియా సంస్థల ప్రతినిధులకే తొలి ఫలితం దక్కింది. ఇది ఏ సంకేతాలను పంపుతోంది.

ఇప్పటికీ "తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘంగా" తెలంగాణ జర్నలిస్టులందరికీ న్యాయం జరగాలన్నదే లక్ష్యం. ప్రజా పాలన రావాలన్న లక్ష్యంతో పని చేసిన సీనియర్ జర్నలిస్టులతో కమిటీలు వేయండి.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెరువు నిండగానే చేరినట్లు మీ దరి చేరిన వాళ్లెవరూ మీ కోసం పని చేయలేదు. ఎవరు అధికారంలో వుంటే వాళ్ల భజన చేసే వారు చుట్టూ మూగుతున్నారు. వారికి తెలంగాణ ప్రయోజనాలు ఆనాడు పట్టలేదు. ఈనాడు పట్టవు. వాళ్లకు తెలంగాణ వెలుగుకన్నా ఆంద్రజ్యోతులు వెలగాలన్న కాంక్షలతో వుంటారు. వాళ్ల ప్రయోజనాల కోసమే, ఏపి అవసరాల కోసమే పని చేస్తారు. ఇప్పటికీ తెలంగాణ విఫల ప్రయోగమనే దానిని వెలుగులోకి తేవాలనే కాచుకుకూర్చున్నారు. వారి నుంచి రాష్ట్రాన్ని అడుగడుగునా కాపాడుకుంటూ వచ్చాము. ఇంకా తెలంగాణ కోసం జీవితాంతం కాపలాగానే వుంటాము. మాకు పెద్ద పీట వేయకపోయినా ఫరవాలేదు. అవకాశవాదులను దగ్గర చేసుకోకండి. వారి ప్రయోజనాలు పూర్తి చేయకండి.

### తెలంగాణ జర్నలిస్టులను దూరం చేసుకోకండి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనిద్దరి మధ్య ఉన్న అనుబంధాలు మరో యాభై వసంతాలు సహృద్భావ వాతావర్ణం ఇలాగే కొనసాగాలని అభిలాషిస్తున్నాను అలాగే తెలంగాణ జర్నలిస్టులను దూరం చేసుకోకండి వాళ్లను ఆదరించి కాపాడుకోండి.

# ఉచిత ప్రయాణం చేసిన 83.42 కోట్ల మహాలక్ష్ములు

**- అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలు - సంస్థ రుణ భారం తగ్గింపునకు ప్రయత్నించాలి - ఆర్టీసీపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలుకు రంగం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పెరిగిన అవసరాలు, నూతన మార్గాలను ఇందుకు ప్రతిపాదిక చేసుకోవాలని ఆయన సూచించారు. టీజీ ఆర్టీసీపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మహాలక్ష్మి పథకం మహిళలు వినియోగించుకుంటున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. మహాలక్ష్మి పథకం అద్భుతంగా ఉందని, ఇప్పటి వరకు 83.42 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, ఇందుకు సంబంధించి మహిళా ప్రయాణికులకు రూ.2,840.71 కోట్లు ఆదా అయ్యాయని మంత్రి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో 7,292 బస్సుల్లో మహాలక్ష్మి పథకం వర్తిస్తోందని ఆయన వివరించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు వస్తున్న మహిళల సంఖ్య పెరుగుతోందని, అందుకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాలను ముఖ్యమంత్రికి అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ లో చూపారు. అనంతరం వివిధ బ్యాంకులు, ఉద్యోగుల భవిష్యత్ నిధి ఖాతా నుంచి వాడుకున్న నిధులు, విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు తదితరాలకు కలిపి రూ.6,322 కోట్ల రుణాలు ఉన్నట్లు అధికారులు వివరించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు చెల్లిస్తున్న వడ్డీ రేటు ఎక్కువగా ఉందని వడ్డీ రేట్ల తగ్గింపు, అప్పుల రీకన్‌స్ట్రక్చన్‌పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

సంస్థపై క్రమంగా రుణభారం తగ్గించాలని ఆయన సూచించారు. మహాలక్ష్మి పథకంతో ఆక్యుపెన్సీ రేటు పెరగడంతో పాటు ప్రభుత్వం చెల్లిస్తున్న రీయింబర్స్‌మెంట్‌తో సంస్థ లాభాల్లోకి వస్తోందని అధికారులు తెలిపారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసీం, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### ఈ చికిత్స నేర్చుకుంటే

# మీ ఇంటికి మీరే డాక్టర్

**-హైదరాబాద్ నేరేడ్మెట్ లో శిక్షణ తరగతులు, చికిత్స శిబిరం**
**- శుక్ర,శని,ఆదివారాలలో 3 గంటల నుండి 5:30 వరకు**
**ఉచిత ఆక్యూ ప్రెషర్, ఆక్యూ పంచర్, రిఫ్లెక్సాల జి చికిత్సలు**





**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** నేటి ఉరుకుల పరుగుల జీవితంలో డబ్బు సంపాదన ధ్యేయంగా మనం సాగుతున్నాము కానీ మనకు, మన కుటుంబానికి వస్తున్న అనారోగ్య సమస్యలకు డాక్టర్ దగ్గరికి వెళ్లి లక్షలు ఖర్చు చేసుకుంటున్నాము కానీ మందు లేని వైద్యంతో మన కుటుంబానికి మనమే వైద్యుడిగా మారి మన కుటుంబ సభ్యుల ఆరోగ్యాలు మనమే కాపాడుకునే విధంగా ఇప్పుడు వంశీ హెూలీ స్టిక్ ఆధ్వర్యంలో ఎలాంటి మందులు లేకుండా కేవలం ఆక్యుపంచర్ చికిత్సతో ఎలాంటి రోగానైనా తగ్గించుకోవచ్చున్న సంకల్పంతో వంశీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హైదరాబాదులోని నేరేడుమెట్ నందు వంశీ యూనివర్సల్ డెంటల్ క్లినిక్ భవనంలో అయిదవ అంతస్తు నందు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ మధ్యాహ్నం వరకు ట్రైనింగ్ క్లాసులు చికిత్సలు నిర్వహిస్తున్నారు.

**శుక్ర, శని, ఆదివారాలలో ఉచిత చికిత్స..**

సెప్టెంబర్ 13, 14, 15 తేదీలలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆక్యుప్రెషర్ ఆక్యూ పంచర్, రిఫ్లెక్సాల జి లపై చికిత్స ఉచితంగా అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. చికిత్స చేయించుకోవాలనుకునే వారు ఈ నెంబర్లకు సంప్రదించండి. వంశీ 9542702549.. 7801027649.

### బీసీ కులగణనపై

# హైకోర్టు కీలక ఆదేశాలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీసీ కులగణన త్వరగా జరిగేలా చూడాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుఎర్ర సత్యనారాయణ. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ పై ధర్మసం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు వాదనలు వినిపించారు నాగుల శ్రీనివాస్ యాదవ్. ఈ క్రమంలో పిటిషనర్ వాదనలకు సానుకూలంగా స్పందించిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి కీలక ఆదేశాలు ఇచ్చింది. మూడు నెలల్లో బీసీ కుల గణన చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ నివేదికను కోర్టుకు సమర్పించాలని కోరింది.సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడనే.తెలంగాణలో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనేదే దానిపై చర్చ జోరుగా జరుగుతోంది. ఇప్పటికే సర్పంచుల పదవి కాలం ముగిసిన ఇంకా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి అప్డేట్ ను ప్రభుత్వం ప్రకటించలేదు. కాగా కులగణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తో సహా పలువురు కీలక నేతలు ఇప్పటికే ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే, స్థానిక సంస్థలు ఎన్నికలు వెంటనే జరపాలని ప్రభుత్వాన్ని ప్రతిపక్షాల నుంచి ప్రభుత్వానికి ఒత్తిడి వస్తోంది. అయితే, దసరా తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా హైకోర్టు కూడా బీసీ కులగణనపై ఆదేశాలు ఇవ్వడంతో దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.గ్యారెంటీలతో కాంగ్రెస్‌కు ముప్పు.కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు తలనొప్పిగా మారాయనే చెప్పాలి. ఇందుకు ప్రధాన కారణం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో స్థానికంగా కాంగ్రెస్ కు వ్యతిరేకత మొదలైంది. సెప్టెంబర్ నెలలో సగంలోకి వచ్చిన ఇంకా రైతు భరోసా- రైతు బంధునిధులను ఇంకా విడుదల చేయకపోవడంతో రైతుల్లో అసహనం వ్యక్తం అవుతోంది. అలాగే రైతు రుణమాఫీ జరిగిందని కాంగ్రెస్ చెప్పుకున్నారు.. వాస్తవానికి వస్తే గ్రామాల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదనే చర్చ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యతిరేకతతో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికకు వెళ్తే పెద్ద దెబ్బ తగిలేలా కనిపిస్తోందని కాంగ్రెస్ అధిష్టానానికి నేతలు చెబుతున్నట్లు పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

### కరీంనగర్ హసన్ పర్తి కొత్త రైల్వే లేన్‌కు

# అనుమతి ఇవ్వండి..

**- రైల్వే మంత్రికికేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లేఖ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక డీపీఆర్, సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఢిల్లీలో అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు లేఖను అందజేశారు.కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లేన్ కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుందని, ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్ లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. కొత్త రైల్వే లేన్ నిర్మాణం పూర్తయితే తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్?వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ ఎక్స్ ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ రైల్వే మంత్రికి బండి సంజయ్ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్ లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు. ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలన మెరుగుపర్చాలని, పార్కింగ్ ను విస్తరించాలని, సోలార్ ప్యానెళ్లను అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ&ఞప్తి చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588